# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




# నమస్సుమాంజలి

పతనమవుతున్న పత్రికా రంగంలో ప్రజాసమస్యలపై పోరాటాన్ని సాగిస్తూ ప్రభుత్వ కార్యక్రమాల పై పూర్తి స్థాయి సమాచారాన్ని చేరవేస్తూ అవినీతి అధికారులపై అనేక వాస్తవ కథనాలను అందిస్తూ ఆకతాయిల అల్లరి మాటలు అనేక అడ్డంకులను అధిగమించి పంచ భూతాల సాక్షి గా ఐదు ఎడిషన్ లతో విజయవాడ కేంద్రంగా కడప అనంతపురం తో పాటు ఏలూరు ,కాకినాడ లనుండి ఉమ్మడి జిల్లాల పరిధిలో అడుగులు వేస్తున్న ప్రజాభూమి దిన పత్రికను ఆదరిస్తున్న అభిమాన పాఠకులకు అనుక్షణం మా వెంటే ఉంటూ పత్రిక అభివృద్ధి లో పాలు పంచుకుంటున్న మా అభిమాన పాత్రికేయ బృందానికి అభినందలు తెలుపుతూ త్వరలో మరిన్ని ఎడిషన్ లతో ప్రజాభూమి ప్రజలకు నేరుగా చేరువ అవుతుందని తెలుపుటకు గర్విస్తూ... అందరికీ

## నూతన సంవత్సర శుభాకాంక్షలు..



# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు 'ప్రజాభూమి' నూతన సంవత్సర శుభాకాంక్షలు





కాకినాడ | సంపుటి:01 | సంచిక:01 | బుధవారం | జనవరి 01, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# గాడి తప్పుతున్న పోలీస్ ...

-ఉప ముఖ్యమంత్రి కే దిక్కులేక పోయే..
-సామాన్యులకు అందని ద్రాక్ష లా..
-చట్టమన్నది చుట్టమైతుంటే..
-ఫ్రెండ్లీ పోలీసు అన్నారు ..పాడు చేశారు వ్యవస్థ ను..
-రాజకీయ పార్టీలకే తప్ప ప్రజలకు అంతా తుస్సే..
-బాస్ లు బాగానే ఉన్నారు..వారి కింది వారే నో బాస్ అంటుంటే..
-స్పందనలను స్పందించే నాధుడే లేడు..
-పైసలు పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తుంటే..
-మాజీ సీఎం సొంత గడ్డపై నో పోలీస్ బాస్..
-కడప జిల్లాకు రెగ్యులర్ ఎస్పీ లేడు..
-ఇంచార్జ్ తోనే సరి పెట్టిన వైనం ఐపీఎస్ లలో సమర్ధులు లేరా..
-కూటమి ప్రభుత్వం లో కొత్త కోణం కొరావడిందా..
-ఫిర్యాదులే పట్టించుకోకుంటే నేరాల తగ్గినట్లేనా..
-రికార్డులు రికార్డుల కోసం తప్పుడు లెక్కలు..
-రెచ్చిపోతున్న సోషల్ మీడియాపై నియంత్రణ ఏది..
-కుటుంబాలను సైతం కించ పరుస్తుంటే ఖాకీ కామ్ గా ఉంటుంటే...
-రాజీవ్ గాంధీ రాలిపోయాడు..
-నాడు పరిటాల రవిని పొట్టన పెట్టుకున్నారు..
-చంద్రబాబు చావు దగ్గరికి వెళ్లి వచ్చాడు..
-పవన్ కళ్యాణ్ కు ప్రాణగండం తప్పిందనుకోవాలి..
-నిఘావ్యవస్థఉందా ..ఉంటే నిద్రపోతుందా..
-ఇదేనా పోలీస్ అంటే....

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు.శాంతిభద్రతలను కాపాడటం, పౌరులను, వారి ఆస్తులను రక్షించడం, నేరాలను నిరోధించడం, దర్యాప్తు చేయడం, వారి అధికార పరిధిలో చట్టాలు, నిబంధనలను అమలు చేయడం వంటివి పోలీసుల బాధ్యత మరి నేటి పోలీసులు తమ బాధ్యత సక్రమంగా నిర్వహిస్తున్నారా అంటే అందుకు సమాధానం ఏమిటన్నది డాలర్ల ప్రశ్న. రాష్ట్రంలో పోలీసులు నేరాల పట్ల ఒకింత ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని చెప్పడంలో తప్పేమీ లేదని పిస్తుంది.చరిత్ర చూస్తే పోలీసుల తప్పిదాలు సాహసాలు రెండూ ఉన్నాయి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాయలసీమ రక్త చరిత్ర ను సైతం అడ్డుగట్ట వేయగలిగిన సమర్ధ వంత మైన పొకేసులు ఉన్నారు. ఏ క్షణాన ఎక్కడ బాంబులు పెళతాయో అన్న అలజడిలో కూడా అద్భుతంగా పనిచేసిన ఐపీఎస్ లు ఉన్నారు.స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీ కార్యక్రమం అనంతపురం లో జరపాలంటే వీలుకానీ పరిస్థితి లో పరిటాల రవి ముందుకు వచ్చి పార్టీ జెండా ఎగుర వేసేలా చేసారు.

మిగతా 2లో




## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం

### నాకు ప్రజలే హైకమాండ్, నేను సమాధానం చెప్పాల్సింది ప్రజలకే



ప్రజాభూమిప్రతినిధి,నరసరావుపేట:

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని, పేదరికం లేని సమాజ మే తన లక్ష్యమని ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయ మైందని, ఇంటి నుంచి బయటకు స్వేచ్ఛగా వచ్చే పరిస్థితులు కూడా లేవని అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని, తాను అలాంటి సీఎం కాదని, సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యత అని అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఏం లేదని, 5 కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అని ముఖ్యమంత్రి అన్నారు. పల్నాడు జిల్లా నరసరావు పేట నియోజకవర్గం యలమంద లలో పించన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఇంటికెళ్లి పింఛను అందిజేత- స్వయంగా కాఫీ పెట్టిన ముఖ్యమంత్రిలబ్ధిదారులు తలారి శారమ్మ, ఏడుకొండలు ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పింఛను అందజేశారు. ఏడు కొండలు ఇంట్లో ముఖ్యమంత్రి స్వయంగా కాఫీ చేశారు. కుటుంబసభ్యులకు ఇచ్చి తానూ తాగారు. అనంతరం వారితో మాట్లాడి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఏడుకొండలు కుమారుడు ఇల్లు కట్టుకునేందుకు రుణంతో పాటు అతనికి స్వయం ఉపాధి కోసం బీసీ కార్పొరేషన్ నుంచి రూ. 5 లక్షల రుణం అందివ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఏడుకొండలు సొంతగా నడుపుతున్న టైర్ల షాపుకు ప్రభుత్వం నుంచి రూ. 60 వేలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మరో లబ్ధిదారు శారమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కరోనాలో భర్తను కోల్పోయిన శారమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

మిగతా 2లో

-దేశంలోనే 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
-ప్రతి నెలా రూ. 4 వేలు పింఛను ఇచ్చే రాష్ట్రమూ ఒక్క ఏపీనే
-గత విధ్వంస పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది
-విర్రవీగిన వారికి ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టారు
-గోదావరి జలాలను బనకచర్లకు తీసుకెళ్లగలిగితే రాష్ట్ర ముఖ చిత్రం మారిపోతుంది
-పల్నాడు జిల్లా యలమందల గ్రామంలో పింఛను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

## పలువురు ఐఏఎస్ లకు పదోన్నతులు

ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:- పలువురు ఐఏఎస్ అధికారులకు పదోన్నతులు లభించాయి. సీనియర్ ఐఏఎస్ అధికారులు సురేష్ కుమార్, సాల్మన్ ఆరోక్య రాజ్‌లకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది.




2000 బ్యాచ్‌కి చెందిన ఈ ఇద్దరు అధికారులకు ముఖ్య కార్యదర్శి హోదా కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 2లో








సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయానంద్

వెల్కమ్ 2025..

### కళ్లు మిరుమిట్లు గొలిపేలా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన ఆస్ట్రేలియా



2

### కొత్త సంవత్సరం రోజున కేటీఆర్ ను బాధ పెట్టవద్దు

రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి: కోమటిరెడ్డి



2

### సమష్టి విజయాల వత్సరం.. 2025లోనూ వికసిత్ భారత్ దిశగా అడుగులు

ప్రజాభూమి

## పేర్ని నానికి హైకోర్టులో ఊరట

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానికి హైకోర్టులో ఊరట లభించింది. గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన కేసులో పేర్ని నానిపై మచిలీపట్నం తాలూకా పీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో ఆయనను ఏ6గా పోలీసులు పేర్కొన్నారు. తనపై కేసు నమోదైన కాసేపటికే పేర్ని నాని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. పోలీసులు అరెస్ట్ చేయకుండా తనకు రక్షణ కల్పించాలని కోరుతూ హైకోర్టులో ఆయన లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను హైకోర్టు విచారించింది.

పేర్ని నాని పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అప్పటి వరకు పేర్ని నానిపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. దీంతో, పేర్ని నానికి స్వల్ప ఊరట లభించినట్టయింది.

## గాడి తప్పుతున్న పోలీస్ ..

మొదటిపేజీ తరువాయి

డాక్టర్ చదువుదామనుకుంటున్న శారమ్మ కుమార్తెకు నీట్ కోచింగ్ ఇప్పించా లని, కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ. 3 లక్షల రుణం అందించాలని అధికారులను ఆదేశించారు. పేదలకు పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీదే:పేదరికం లేని సమాజం స్థాపిం చాలని, కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయా లను అనుగుణంగా ముందు కెళ్తున్నా ము. దేశంలో 64 లక్షల మంది పె న్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఒక్క ఏపీనే. అలాగే ప్రతినెలా పేదలకు రూ. 4 వేలు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రమూ ఏపీనే. అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెల నుంచి పింఛను ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాము. నక్సలిజం ఉన్నా నాయకుడు గా వచ్చి నాటి నిరుపేదల కు అండగా ఉండి ఇదే పోలీసు అధికారుల నిర్లక్ష్యం తో అశువులు బాసాడు. నేటి ముఖ్యమంత్రి నిఘా వ్యవస్థ నిర్లిప్తత కారణంగా చావు అంచుల వరకు వెళ్లి ఆ వెంకటేశ్వరుడు దయ వల్ల బ్రతికి నేడు ప్రజాసేవలో పరిత పిస్తున్నాడు.సమాజంలో రౌడీ అల్లర్ల పై ఉక్కుపాదం మోపి రాయల సీమ లో కడపజిల్లాలో ఆనాటి బడా నేతల ను సైతం పంచెలు తడిపేల చేసిన స్వర్గీయ చదలవాడ ఉమేష్ చంద్ర ఉన్మాదుల చేతిలో ఒరిగిపోయాడు. నేడు ఉన్నత పదవిలో ఉన్న డీజీ శంఖబ్రత బాగ్చీ కడపజిల్లా జమ్మలమడుగు లో ఏరులై పారుతున్న రక్తపుమడుగుల్లో ఆనాడు తిరిగి ఫ్యాక్షనిజాన్ని ఏరి పారేసే విదంగా నాడు ఏ ఎస్పీ హోదాలో సమర్థవంతంగా పనిచేసారు. గత టీడీపీ ప్రభుత్వం లో ఇంటిలిజెన్స్ డీజీ ఎబి వెంకటేశ్వరరావు మోటార్ సైకిల్ పై అడవుల్లో తిరిగారు. నాటి ఎమ్మెల్యేను నక్సల్స్ హత మార్చిన ఉదంతంలో. మరి ఇంతటి సమర్ధ వంత మైన ఐపీఎస్ లు ఉన్నా ఎందుకు శాంతిభద్రత ల విషయంలో అలసత్వం వహిస్తున్నారా లేక ఇంకెదయున కార ణం ఉందా అన్నది అర్థం కావడం లేదు. నిన్న కాక మొన్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన లో నిఘా వ్యవస్థ వైఫల్యం పూర్తిగా కొట్టొచ్చినట్లు కనిపించింది. ఆయన పర్యటన సమ యంలో ఒక నకిలీ ఐపీఎస్ పోలీసులతో పాటు విధుల్లో పాల్గొని పోలీసు పరువు పోయేలా చేసాడంటే మన పోలీసు వ్యవస్థ ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోం దో అర్థం కావడం లేదు. పోనీ అతనిని గుర్తించి వెంటనే దిద్దుబాటు చర్యలు చేసారా అంటే అది కూడా సూన్యం. ప్రమాదం జరిగిన తరువాత హడావిడి చేసి మీడియా లోకి ఎక్కక ముందే ముం దు జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద ప్రమా దాలు జరగకుండా ఉండేవి కాదుగా. ఇలాంటి పరిస్థితిల్లో సామాన్య ప్రజలలో పోలీసుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటుందని ఆశించాలి.రాష్ట్ర రాజకీయా లను శాసించిన వైఎస్సార్ ఇలాఖా లో ఫ్యాక్షన్ పడగవిప్పిన సమ యంలో కూడా జిల్లా పోలీస్ బాస్ లు పని చేసా రు. కానీ నేడు మాజీ ముఖ్యమంత్రి జగన్ జమానాలో ఉన్న కడపజిల్లాకు ఖాకీ బాస్ లేక పోవడం ఒకింత ఆశ్చర్యాన్ని గురి చేస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కు అనుకూలంగా ఆ జిల్లాలో పని చేసే ఐపీఎస్ లే లేరా లేక ఏముంది లే అక్కడ ఐపీఎస్ ఉన్నా లేక పోయినా అంత ప్రశాంతంగా ఉందా అన్న ఆలోచన లో ప్రభుత్వం ఉందా అన్నది ఆలోచన చేయాల్సి వస్తుంది. చంద్రబా బు అంటే పరిపాలన పరిపాలన అంతే చంద్ర బాబు అన్న బ్రాండ్ ఉన్న నేపథ్యంలో కూట మి ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనపై కూసింత అను మానం కలిగేలా రావడం చూస్తే కొంచెం సందేహం వ్యక్తం అవుతోంది. అయి తే ప్రదానంగా రాజకీయ పార్టీల ప్రమే యం వ్యవస్థ ల్లోకి చొచ్చు కుని పోవ డంతో పోలీసు బాస్ లు ఉన్నా బాస్ ల కింద పని చేసే వారు బడా బాస్ లాగా ఫీల్ అవుతూ ప్రజల నుంచి పిర్యాదు ల పట్ల స్పందన లేక పోవడంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన పై అనేక సందేహాలు వ్యక్తం అవుతు న్నాయి. ఇలా అవ్వడం వల్లే అన్నమయ్య జిల్లా లో జరిగిన హత్య ఉదంతం వెలుగుచూసింది. నేరస్తుడు ఇతర దేశాల నుంచి వచ్చి హత్య చేసి దేశం విడిచి పోయి తానే హత్య చేసినట్టు సోషియల్ మీడియా ద్వారా వెల్లడి చేస్తే కానీ తెలియని పరిస్థితి లో ఉన్నామంటే లోపం ఎవరిది అన్నది అర్థం చేసుకోవాలి. రాజకీయ పరమైన అంశాలపై ఉన్న ఆసక్తి సామాన్య ప్రజల పట్ల కొరవడిందనీ చెప్పాల్సి వస్తుంది. ఇక బెజవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నగర పోలీస్ కమిషనర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సందేశాన్ని ఇస్తున్నా కింది స్థాయిలో కొంతమంది సిబ్బంది అయిన ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు. అందుకు ఉదాహరణ గా భవనిపురం పోలీసులను టార్గెట్ చేస్తూ పోలీసు వ్యవస్థ ను కించ పరిచే విధంగా సెల్ ఫోన్ పోతే సీపీ కారణం.. జేబులో చిల్లర పోతే ఏసీపీ ..ఇలా రెండు వర్గాల మధ్య ఏర్పడిన విబేధాలు ఏకంగా ఒక పోలీస్ స్టేషన్ పైనే సోషియల్ మీడియా వేదికగా పుకార్లు షికార్లు కొట్టిస్తుంటే గత సీపీ రామకృష్ణ ఓ పత్రికా సంపాదకుడి పిర్యాదు తోఇరు వర్గాలపై బైన్డోవర్ కేసు పెట్టి మళ్లీ ఇలాంటి చర్యలు పునరావృతం అయితే చట్టపరమైన చర్యలలో గట్టిగా ఉంటాయని తెలిపిన ఏమాత్రం మార్పు రాని ఒక వర్గం సోషియల్ మీడియా వేదికగా కుటంబ విలువలను డిగజార్చే విదంగా వాట్సప్ లలో పంపితే అయ్యా చూడండి ఈ ఘోరం అని సీపీ నిర్భహించే స్పందనలో పిర్యాదు ఇస్తే సీపీ డీసీపీ లు స్పందించారు గాని ఏసీపీ సీఐ లకు ఏమొచ్చిందో కానీ కూర్చోబెట్టి రాచ మర్యాదలు చేసి పంపితే న్యాయం నవ్వుల పాలయిందని అనుకోవాలా ఈ నిర్లక్ష్యపు అధికారులతో ఇంకెన్ని నేరాలు ఘోరాలు చూడలో తెలియడం లేదు మరి. ఇలాంటి అధికారులు ఉన్నంత వరకు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు కష్ట నష్టాలు తప్పవని భావిస్తూ ఈ ఏడాది నుండైన ఎంతో కష్ట పడుతున్న ఉన్నతాధి కారుల ఆశయ సాధన కు కింది స్థాయి అధికారులు కూడా కృషి చేయాలని కోరుకుంటూ పోలీస్ వ్యవస్థ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజే స్తోంది ప్రజాభూమి దినపత్రిక.

## కళ్లు మిరుమిట్లు గొలిపేలా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన ఆస్ట్రేలియా

న్యూఢిల్లీ:పాతకు వీడ్కోలు పలుకుతూ, కొత్తకు స్వాగతం చెబుతూ... ప్రపంచవ్యాప్తంగా 2025 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతున్నారు. మొదటగా పసిఫిక్ ద్వీపదేశాలు నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాయి. తాజాగా, ఆస్ట్రేలియా తూర్పు తీరంలోని సిడ్నీ నగరం కూడా 2025 సంవత్సరానికి వెల్కమ్ చెప్పింది. కళ్లు మిరుమిట్లు గొలిపేలా బాణసంచా విన్యాసాలు, ఆకట్టుకునే లేజర్ లైటింగ్ తో ప్రఖ్యాత సిడ్నీ హార్బర్, ఒపెరా హౌస్ జిగేల్మన్నాయి. వేలాది మంది ప్రజలు సిడ్నీ హార్బర్ వద్దకు చేరుకుని నూతన సంవత్సర ఘడియలను ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. తోటివారికి హ్యాపీ న్యూయర్ చెబుతూ 2025లోకి ప్రవేశించారు. సిడ్నీ హార్బర్ వద్ద న్యూ ఇయర్ సంబరాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం

మొదటిపేజీ తరువాయి

ఒక రోజు ముందుగా 31వ తేదీనే పింఛను అందిస్తున్నాము. మంచి నాయకత్వం ఉంటే అంతా మంచే జరుగుతుంది. ప్రతి లబ్ధిదారునికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ అందాలన్నదే నా ఆశయం . సిబ్బంది ఇంటి దగ్గర పెన్షన్ ఇవ్వకుండా ఆఫీస్ లో ఇస్తే ఊరుకోము. వెంటనే మెమో పంపిస్తాము. ఫోన్లో జీపీఎస్ ద్వారా వెంటనే సమాచారం మాకు వచ్చేస్తుంది. గాడి తప్పిన పాలనను పట్టాలెక్కి స్తున్నాం:జీవితంలో ఎప్పుడూ చూడని విధ్వంసం గత ఐదేళ్లలో చూశాను. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి ధ్వంసం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ దారి మళ్లించేశారు. జే ట్యాక్స్ కు భయపడి పారిశ్రామికవేత్తలు ఏపీ వైపే చూడలేదు.

గాడి తప్పిన పాలనను పునరుద్ధరిస్తున్నాను. ఇప్పటికే పేదవాళ్ల ఆకలి తీర్చడానికి 198 అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశాము. అవసరమైతే మరిన్ని పెడతాం. చెత్తపై పన్ను ఎత్తేశాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తివేశాం .మత్స్యకారుల ఉపాధి దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు 10 శాతం కేటాయించాం. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులే. డ్రోన్స్ ద్వారా వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తున్నాం. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ఖాతాల్లో డబ్బు వేస్తున్నాం.

గంజాయి, డ్రగ్స్ ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నాము. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకున్నాను. దేశంలో ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన మన్మోహన్ సింగ్ కు ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా మనం సంతాపం తెలపాలి. గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి:పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. నదుల అనుసంధానంతో నీటి కొరత తీర్చి, కరువు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాము. వరదలతో గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. ఈ సంవత్సరం కృష్ణా నదికి వచ్చిన వరదలతో 800 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి – గోదావరి నుంచి 300 టీఎంసీల నీటిని ఒడిసిపట్టి బనకచర్లకు తరలిస్తే మన రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. ఆ దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాము. కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది:తెలుగుదేశం పార్టీ కార్యకర్తల రుణం తీర్చుకోలేము. వారు పార్టీ కోసం చేసిన సేవలు వెలకట్టలేనివి. పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇస్తున్నాను. టీడీపీ సభ్యత్వాలు 90 లక్షలు దాటడం రికార్డు. 40 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా టీడీపీని అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ అభివృద్ధి అందించడమే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. పింఛన్ల పంపిణీ అనంతరం యలమందల గ్రామంలోని కోదండ రామాలయాన్ని ముఖ్యమంత్రి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

## సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయానంద్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు. మాజీ సీఎం నీరబ్ కుమార్ మంగళవారం పదవీవిరమణ చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర కొత్త సీఎస్‌గా విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు.

రాష్ట్ర సచివాలయంలో టీటీడీ, దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానాల వేద పండితుల దివ్య ఆశీస్సులతో సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు.ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జి.సాయి ప్రసాద్, యం.టి.కృష్ణబాబు, టిటిడి ఈఓ శ్యామలరావు, జిఏడి కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ముఖ్య కార్యదర్శులు కాంతిలాల్ దండే, జయలక్ష్మి, కుమార్ విశ్వజిత్, పలువురు కార్యదర్శులు, ఇతర అధికారులు సిఎస్ కి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

## పలువురు ఐఏఎస్ లకు పదోన్నతులు

మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పన శాఖ ముఖ్య కార్యదర్శిగా సురేష్ కుమార్ ను రీడిజిగ్నెట్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం డిప్యూటేషన్ పై సాల్మన్ ఆరోక్య రాజ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు.అలాగే.. 2009 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారులకు కూడా పదోన్నతులు పొందారు. కార్తికేయ మిశ్రా, వీరపాండ్యన్, సీహెచ్ శ్రీధర్‌లకు కార్యదర్శి హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎంఓలో సహాయ కార్యదర్శిగా ఉన్న కార్తికేయ మిశ్రాకు.. అక్కడే సీఎం కార్యదర్శిగా పదోన్నతి కల్పించారు. మరోవైపు.. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈఓగా వీరపాండ్యన్ కొనసాగనున్నారు. కడప జిల్లా కలెక్టర్‌గానే శ్రీధర్‌ను కొనసాగిస్తూ ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు.. ఇద్దరు ఐపీఎస్ అధికారులు విక్రాంత్ పాటిల్, సిద్ధార్థ్ కౌశల్‌లకు పదోన్నతులు కల్పించారు

## కొత్త సంవత్సరం రోజున కేటీఆర్ ను బాధ పెట్టవద్దు..

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

ఫార్ములా ఈ-కార్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెట్టుకున్న క్వాష్ పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. తీర్పు ఇచ్చేంత వరకు కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ... కొత్త సంవత్సరం రోజున కేటీఆర్ ను బాధ పెట్టవద్దని ఎద్దేవా చేశారు. న్యూ ఇయర్ ను ఎంజాయ్ చేయనివ్వాలని చెప్పారు.

ఒక రెండు రోజులు ఎంజాయ్ చేయనిద్దామని... జనవరి 3, 4 తేదీల్లో కేటీఆర్ గురించి చూద్దామని వ్యాఖ్యానించారు.నల్గొండ జిల్లా ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ అని కోమటిరెడ్డి చెప్పారు. 4 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్ట్ నీరు ఇస్తుందని అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పని చేయరని... కాంట్రాక్టర్లు పని చేయకపోతే మంత్రికి చెప్పాలని సూచించారు. అధికారులు సీరియస్ గా పని చేస్తే ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి చేయవచ్చని చెప్పారు. ఎస్ఎల్బీసీ ఒక వరల్డ్ వండర్ అని... ఇది పూర్తయితే ప్రపంచమంతా వచ్చి చూస్తుందని అన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తెలుగు ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో మీకు ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని కోరుకుంటున్నానని అన్నారు. 2024లో సంవత్సరంలో మీరు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోందని చెప్పారు. కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలను ఆవిష్కృతం చేశామని అన్నారు. పేదవాడి భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పింఛన్ల మొత్తాన్ని పెంచామన్నారు. ప్రతి ఇంట కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చెప్పారు. ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి రైతన్నలో సంతోషాన్ని నింపామన్నారు. మీ ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చేస్తున్నామని చెప్పారు. కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నాంది పలికామని అన్నారు. కొత్త సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం వేదిక కాబోతోందని ఉద్ఘాటించారు. 'స్వర్ణాంధ్ర-2047' విజన్ సాకారమే లక్ష్యంగా పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తూ అటు ప్రజా సంక్షేమాన్ని – ఇటు రాష్ట్రాభివృద్ధిని మీ అందరికీ సహకారంతో చేసి చూపిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## సమష్టి విజయాల వత్సరం.. 2025లోనూ వికసిత్ భారత్ దిశగా అడుగులు

న్యూఢిల్లీ: నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ తరుణంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను ప్రజలతో పంచుకున్నారు. సమష్టిగా కృషిచేసి 2024లో అనేక విజయాలు అందుకున్నామని, 2025లో మరింత కష్టపడి 'వికసిత్ భారత్' కలలను సాకారం చేసుకుందామని పేర్కొన్నారు. ప్రగతి, ఐక్యత, వికసిత్ భారత్ దిశగా వేసిన అడుగులను ఈ ఏడాది గుర్తుచేస్తుందన్నారు. దేశం ఈ ఏడాది కాలంలో సాధించిన విజయాలను వివరిస్తూ ఒక వీడియోను షేర్ చేశారు. భారతదేశం అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిన సంవత్సరం 2024 అని ప్రధాని తెలిపారు. గ్రామీణ విద్యుద్దీకరణ, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్, డిజిటల్ కనెక్టివిటీ, లింగ సమానత్వం వంటి అంశాల్లో ఈ ఏడాది అసాధారణ ప్రగతిని సాధించామని అన్నారు. భారతదేశ విధానాలు, కార్యక్రమాలతో దేశంలో నిలకడైన మార్పులు వచ్చాయని, ముఖ్యంగా గ్రామీణ-పట్టణ అసమతౌల్యత తొలగిందని అన్నారు. గ్రామీణ భారతంలోని ప్రజల స్థితిగతులను మెరుగుపరచడంపై ఈ ఏడాది ప్రధానంగా దృష్టిసారించామని అన్నారు. పీఎం జన్‌ధన్ యోజనతో సహా అనేక పథకాలు సానుకూల ఫలితాలనిచ్చాయని, 54 కోట్ల ఫస్ట్ టైమ్ బ్యాంక్ హోల్డర్లు ఫార్మల్ బ్యాంకింగ్ సిస్టంలోకి వచ్చారని చెప్పారు. పీఎం ఆవాస్ యోజనతో గ్రామీణ హౌసింగ్ ముఖచిత్రమే మారిపోయిందని, 3.2 కోట్లకుపైగా గృహాలు మంజూరుచేయగా, 2.7 కోట్ల గృహాలు పూర్తయ్యాయని వివరించారు. లబ్ధిదారులలో 74 శాతం మహిళలే ఉన్నారని చెప్పారు. గ్రామీణ విద్యుద్దీకరణతో గ్రామాల్లో పదేపదే పవర్ కట్స్‌కు తెరపడిందన్నారు. దేశంలోని ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసిందని మోదీ అన్నా రు. 6 లక్షల గ్రామాలకు 4జి కనెక్టివిటీ వచ్చింద న్నారు. 'ఇండియా గ్రోత్ స్టోరీ'లో గ్రామీణ భారతం ఇప్పుడు చురుకైన భాగస్వామ్యం కలిగి ఉందని చెప్పారు. విధాన నిర్ణయాలు, పాలనలో మహిళల పార్టిషిపేషన్ కూడా పెరిగిందని, శాసనసభలు, పంచాయతీల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందని, ఓటింగ్‌లో పాల్గొంటున్న మహిళల శాతం కూడా పెరిగిందన్నారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ఈ ఏడాది గణనీయంగా పెరిగినట్టు చెప్పారు. 2017లో 400 మిలియన్ లావాదేవీలు జరగ్గా, 2024లో 170 బిలియన్ ట్రాన్సాక్షన్లు జరిగాయన్నారు. ఈ ఏడాది ఒక్క అక్టోబర్ మాసంలోనే రికార్డు స్థాయిలో 500 మిలియన్ ట్రాన్సాక్షన్లు జరిగినట్టు తెలిపారు.పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం విషయంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఎంతో ప్రగతి సాధించామని, 2021లో ఒకే రోజు 25 మిలియన్ కోవిడ్-19 వ్యాక్సిన్లు వేశామని చెప్పారు. వ్యాక్సిన్ డిస్ట్రిబ్యూషన్‌లో కూడా గ్లోబల్ లీడర్‌గా భారత్ నిలిచిందని చెప్పారు. ఆపన్న దేశాలకు 300 మిలియన్ వాక్సిన్లు ఎగుమతి చేశామని తెలిపారు. మౌలిక వసతులకల్పన ఊపందుకుందని, 66 ఏళ్లలో 91,000 కిలోమీటర్ల మేర హైవేలు నిర్మిస్తే, తమ ప్రభు త్వం గత పదేళ్లలో మరో 54,000 కిలోమీటర్ల నెట్‌వర్క్‌ను విస్తరించిందని మోదీ తెలిపారు. ఆర్థిక వృద్ధి, కనెక్టివిటీ, వాణిజ్యం, ఉద్యోగ అవకాశాలు దేశవ్యాప్తంగా పెరగడానికి ఈ చర్యలు దోహదపడ్డాయని చెప్పారు. గత దశాబ్ద కాలంలో 1.5 లక్షలకు పైగా స్టార్టప్‌లు రిజిస్టర్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలతో మార్కెట్ నుంచి సానుకూల స్పందన రావడంతో పాటు రిటైల్ ఇన్వెస్టర్ల బేస్ పెరిగిదంన్నారు. మ్యూచ్యువల్ ఫండ్స్ ద్వారా ఫైనాన్షియల్ మార్కెట్‌లో ప్రజల పార్టిసిపేషన్ పెరగడం కూడా ఇండియాస్ గ్రోత్ స్టోరీని, దీర్ఘకాలిక అవకాశాలను ప్రతిబింబిస్తోందని అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా 2025లోనూ మరింత ముందుకు అడుగులు వేయడం ద్వారా 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశం కలను సాకారం చేద్దామని ప్రధాని అభిలషించారు.

# 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్.

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



కోనసీమ జిల్లా ప్రజానీ కానికి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ 2025 నూతన సంవత్సర శుభా కాంక్షలు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 2024 సంవ త్సరానికి వీడ్కోలు పడుకుతూ 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2024 సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పటిష్టంగా అమలు పరిచి జిల్లాను అన్ని రంగాలలో అభ్యు దయ, ప్రగతి పథంలో పయనింప చేయడం జరిగిందని,భవిష్యత్తులో కూడా ప్రభుత్వ, అభివృ ద్ధి సంక్షేమ కార్యక్రమాలు మరింత పటిష్టంగా అమ లు పరుస్తూ పథక ఆశ యాలతోపాటు లక్షిత వర్గాలకు సంక్షేమ ఫలా లు సకాలంలో అందించే దిశగా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు ఎప్పటి కప్పుడు తీసుకుంటో%శీ%ద న్నారు. కొత్త ఏడాదిలో కోనసీమ జిల్లా అన్ని రంగాలలో మరింత గా సర్వతోముఖాభివృద్ధి సాధించేలా నూతన ఓరవడితో నిర్మాణాత్మక అభివృద్ధికి చేసే కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వాము లు కావాలన్నారు. అదే విధంగా జిల్లా ప్రజలకు నూతన సంవత్సరంలో భగవంతుని దయతో మంచి జరగాలని ఆకాం క్షించారు. 2025 నూతన సంవత్సరంలో జిల్లా వాసులందరూ సిరి సంపదలు ఆయురారోగ్యాలతో ఆరోగ్యవంత మైన జీవనాన్ని గడపాలని కోరుతూ కొంగొత్త ఆశలతో నూతన సంవ త్సరానికి ఘన స్వాగతం పలికారు కొత్త అశలు ఆశయాలతో ముందుకు సాగాలని కొత్త సంవత్సరం మీ జీవితంలోకి సంతోషాలు విజయాలు తీసుకురావాలని తల పెట్టే ప్రతి పని విజయ వంతమై మరపురాని జ్ఞాపకాలను అందించాలని, మీ కలలు నిజమయ్యే సంవత్సరం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను.

## నారావారిపల్లి లో జరగబోయే మెగా జాబ్ మేళాకు సంబంధించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్స్ ఆవిష్కరణ..!

ప్రజా భూమి,చంద్రగిరి:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, సిడాప్ మరియు డి ఆర్ డి ఏ మరియు పంచాయతీరాజ్ (జి ఎస్ డబ్ల్యు ఎస్)సంయుక్త ఆధ్వర్యంలో ల03- 01-2025 తేదీ శుక్రవారం టీటీడీ కల్యాణ మండపం, నారావారిపల్లి నందు జరగబోయే మెగా జాబ్ మేళా కొరకు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ చేతుల మీదుగా మెగా జాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకుల కోసం 20 బహుళ జాతీయ కంపెనీలలో 1200 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. కావున ఈ అవకాశాన్ని అందరూసద్వినియోగపర్చుకోవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఐదవ తరగతి పైన చదువుకున్న మరియు పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో, బిటెక్, లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను అని తిరుపతి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి,ఆర్.లోకనాథం ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించవలెననికోరారు. రిజిస్ట్రేషన్ లింకు: https://naipunyam.ap.gov.inరిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 02-01-2025.ఇతర వివరములు కొరకుదిగువ తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించండి: ౦91 9160912690,౦91 90305 27160,౦91 91775 08279.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఏపీ ఎస్ ఎస్ డి సి సిబ్బందిజిల్లానైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి ఆర్. లోకనాథం, , తిరుపతి జిల్లాఏ డి ఎస్ డి ఓ ఏ పి. మురళీకృష్ణ,డిపిఓ గణేష్, హెచ్ ఆర్ ఎం ఐ ఎస్ ఆర్. శ్రావణి,ఎన్ టి ఓ ఏ. సునేష్,తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చు

ప్రజాభూమి, వేంపల్లె




ధ్యానం చేయడం వలన విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడీలు ఆందోళనలను అధిగమించవచ్చునని ఇరుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. మంగళవారం క్యాంపస్లో ఇటీవల జరిగిన మొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని కొనసాగింపుగా ధ్యాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతికి, ధ్యానం యొక్క ప్రాముఖ్యతను ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్దేశిస్తూ విద్యార్థులచే కొంత సమయం ధ్యానం చేయించారు. అనంతరం ఈశ్వరి దంపతులు మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకోవడం పట్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం డీన్ ఆఫ్ అకాడమీక్స్ రమేష్ మాట్లాడుతూ ధ్యానం చేయడం వలన సమయాన్ని సద్వినియోగం పరుచుకోవడమే కాక, తమ జీవిత లక్ష్యాలను చేరుకోవడంలో సఫలీకృతం అవుతారని తెలియజేశారు. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరాన్ని ధ్యానంతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఓ పి. రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దీప్తి, యోగా అధ్యాపకురాలు వి. లక్ష్మీ భారతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై స్పందించకుంటే నిరసన...

## వైస్ చైర్మన్ జాన్ మోసెస్ హెచ్చరిక



ప్రజా భూమి, సామర్లకోట,

ప్రతీనెలా కౌన్సిల్ సమావేశాల్లో వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించమని కోరుతున్నా, వాటిపై ఎలాంటి చర్యలు చేపట్టని అధికారుల ధోరణి మారడం లేదని మురికివాదడలు, దళిత వార్డుల్లో అభివృద్ధి పనులపై అధికారులు స్పందించకుంటే వచ్చే కౌన్సిల్ సమావేశంలో బైటాయించి నిరసన తెలపనున్నట్టు మున్సిపల్ వైస్ చైర్మన్ ఊభా జాన్ మోసెస్ హెచ్చరించారు. మంగళవారం సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ హాలులో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జీరో అవర్ ను సభ్యులు కోరి వార్డుల్లో అపరిష్కృతంగా ఉన్న పనులపై అధికారిలపై ద్వజమెత్తారు. కరణం రాజ్ కుమార్, కాళ్ళ శ్యామల, నేతల హరిబాబు, వైస్ చైర్మన్ జాన్ మోసెస్, ఆవాల లక్ష్మీ నారాయణ, రెడ్నం సునీత, పాగా సురేష్, పిట్టా సత్యనారాయణ, తదితరులు మాట్లాడుతూ వారి వార్డుల్లో పెండిగులో ఉన్న రహదారులు, డ్రెయిన్ లు, కల్వర్టులు, పారిశుధ్యం, త్రాగునీరు వంటి అంశాలపై మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య ను నిలదీశారు. కొన్ని వార్డుల్లో అవసరం లేకున్నా రోడ్డుపై రోడ్డులు నిర్మిస్తున్నారని, అవసరమైన చోట కనీస సదుపాయాలు ఉండటం లేదని వైస్ చైర్మన్ జాన్ మోసెస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా తమ వార్డులో సమస్యలు పరిష్కరించకుంటే నిరాహార దీక్షకు పూనుకోనున్నట్టు కౌన్సిలర్ రెడ్నం సునీత అధికారులను హెచ్చరించారు. ఇంకా అన్నా క్యాంటీన్ నిరూపయోగంగా ఉంటుందని కేవలం 50-60 మంది మాత్రమే దానిని ఉపయోగించుకుంటున్నారని కౌన్సిల్లర్ నేతల హరిబాబు ఆరోపించారు. దానికి కమిషనర్ వివరణిస్తూ ప్రతిరోజు మధ్యాహ్నం 250 మంది, రాత్రి 250 మంది పైబడే భోజనాలు చేస్తున్నారని, దానికి భోజనం చేసేవారి పేస్ స్కానింగ్ యంత్రం కూడా ఏర్పాటు చేసామని ఆమె స్పష్టం చేశారు. అనంతరం సమావేశం కోసం ఏర్పాటు చేసిన ఎజెండా అంశాలను సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల అధికారులు, అందరు కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ సి , ఎస్ టి వర్గాల పై అరాచకాలు, అకృత్యాల కేసుల్లో బాధితులకు

# సత్వర పరిహారం న్యాయం అందేలా సమన్వయము తో చర్యలు చేపట్టండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ





ఎస్సి, ఎస్టీ వర్గాలపై అరాచకాలు, అకృత్యాల కేసులలో బాధితులకు సత్వర పరిహారం, న్యాయం అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పోలీస్, రెవెన్యూ అధికారులను కోరారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ, దాడులు, దుష్కృత్యాల నిరోధ చట్టం అమలుపై ఏర్పాటైన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ సంయుక్తంగా నిర్వహించారు.సమావేశంలో గడచిన మూడు సంవత్స రాలలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి ఇన్వెస్టిగేషన్ పురోగతి, బాధితులకు ఆర్థిక సహాయం పంపిణీ తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 53 అట్రాసిటీ కేసులు విచారణలో ఉండగా, కాకినాడ డివిజన్ పరిధిలో 26, పెద్దాపు డివిజన్ పరిధిలో 27 ఉన్నాయన్నారు. వీటిలో కుల ధృవీకరణ పత్రం, లీగల్ ఓపీనియన్, నిందితుల అరెస్టు, కోర్టు కోరిన వివణలు, స్టే ఆర్డర్లు వంటి అంశాలలో పెండింగ్ ఉన్న అంశాలపై పోలీస్ రెవెన్యూ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి కేసులన్నిటిపై జనవరి 10 నాటికి విచారణ పూర్తయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. నూతన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ ఏర్పాటైయ్యేలోపు పెండింగ్ కేసులన్నిని పరిష్కరించేందుకు కృషిచేయాలని కోరారు. జిల్లాలో మొత్తం 186 అట్రాసిటీ కేసులలో బాధితులకు రిలీఫ్ చెల్లించాల్సి ఉండగా 128 కేసుల బాధితులకు ఈ సహాయం అందించడం జరిగిందని, మిగిలి 29 కేసులకు కూడా సత్వర పరిహారం అందేట్లు తహశిల్దారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే జిల్లా అధికారులందరూ తమ తమ శాఖలకు సంబంధించి ఎస్సి ఉపకుల వర్గీకరణపై ఏర్పాటైన ఏక సభ్య కమీషన్ ఇటీవల జిల్లాలో పర్యటిం చిన సందర్భంగా కోరిన ఉపకులాల వారీ సమాచారంపై నివేదికలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, డిఆర్ఓ జె.వెంకట్రావు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి జి.శ్రీనివాసరావు, కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, పెద్దాపురం ఆర్డిఓ కె.శ్రీరమణి, పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు, ఎపిపి జి.విజయ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపిన అబ్కారీ శాఖ

### ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ

ప్రజా భూమి ప్రతినిదివిజయవాడ,




ఎన్ఫోర్స్మెంట్ కార్యకలాపాలను ముమ్మరం చేసిన ఫలితంగా విభిన్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలిగామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్డిపిఎల్), నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ (ఎన్డిపిఎస్)పై ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం చేపట్టిన దాడులు మంచి ఫలితాలను ఇచ్చాయన్నారు. గణాంకాల ప్రకారం, 2024 జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ 14,539 ఐడి మద్యం, బెల్లం కేసులను గుర్తించిందన్నారు. 6,157 మందిని అరెస్టు చేయటమే కాక, 1,68,185 లీటర్ల ఐడి మద్యం, 381 వాహనాలు సీజ్ చేసామన్నారు. 61, 09, 472 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసామన్నారు. ఎన్డిపిఎల్ మద్యంకు సంబంధించి 8,681 , ఎన్డిపిఎస్ పరంగా 149 కేసులు నమోదు చేసి, 362 మంది నిందితులను అరెస్టు చేశామని రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. 4,983 కిలోల గంజాయి, 11.3 కిలోల ఓపియం గసగసాలు, 48 వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమ కల్లు వ్యాపారం నియంత్రణలో భాగంగా 266 కేసులు నమోదు చేసి 58 మందిని అరెస్టు చేసామని, 94 లీటర్ల కల్తీ కల్లును స్వాధీనం చేసుకున్నామని స్పష్టం చేసారు. నూతన సంవత్సరం ఆగమన శుభవేళ ప్రొహిబిషన్, ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ అబ్కారీ శాఖ చేపట్టిన ప్రయత్నాలు గణనీయమైన ఫలితాలను ఇచ్చాయన్నారు. అక్రమ మద్యం, ఇతర నిషేధిత పదార్థాల అమ్మకాలు, పంపిణీని నిరోధించడానికి భవిష్యత్తులో సైతం అవిశ్రాంతంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడానికి, అబ్కారీ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ను ఏర్పాటు చేసామని, ఎక్సైజ్ సంబంధిత నేరాల గురించి ఫిర్యాదులను స్వీకరించడానికి టోల్-ఫ్రీ నంబర్ (14405) అందుబాటులో ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ను మద్య రహిత రాష్ట్రంగా మార్చేందుకు నవోదయం 2.0 పేరిట ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు.

**నూతన సంవత్సర వేడుకల కోసం నేడు వ్యాపార గంటల పొడిగింపు**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో 2025 జనవరి 1వ తేదీన కూడా మద్యం దుకాణాలు, బార్ల పని వేళలను పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసింది. అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాల వారు విక్రయాలు జరుపుకునేందుకు ఉత్తర్వులు జారీ చేసారు. సాధారణ బార్ లతో పాటు ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే బార్ లు, ఇన్-హౌస్ , ఈవెంట్ పర్మిట్ లైసెన్స్లు కలిగిన వారు రాత్రి ఒంటిగంట వరకు మద్యం సరఫరా చేయవచ్చు. అయితే నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం, ఐడీ మద్యం అమ్మకాలు అమ్మకాలపై గట్టి నిఘా ఉంటుందని మీనా స్పష్టం చేసారు.

## విద్యుత్ చార్జీలు పెంచి సిగ్గులేకుండా ధర్నాలు చేస్తారా..?- ప్రజలు మీ ముఖాలపై ఉమ్మేస్తారు

- 10 సార్లు చార్జీలు పెంచిన జగన్ ఇంటిముందు ధర్నాలు చేయండి
- ప్రజా క్షేత్రంలో ధర్నాలు చేసే నైతిక అర్హత వైసీపీకి లేదు
- ఆపండి మీ ధర్నాల నాటకం
- పుష్కరాలకు మరో రాజమండ్రిని చూస్తారు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిదిరాజమహేంద్రవరం



పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచిన వైసీపీ నాయకులు ధర్నాలు చేయడానికి సిగ్గులేదా అని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రశ్నించారు. చార్జీలు పెంచిందీ వారే ధర్నాలు చేస్తుంటే ప్రజలు ఉమ్మేస్తున్నారని మండిపడ్డారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచిన జగన్ ఇంటి ముందు వారంతా ధర్నాలు చేయాలని సూచించారు. రాజమండ్రి సిటీలో కేడర్ లేని వైసీపీ నాయకుడు ధర్నా చేస్తే పక్కన కార్యకర్తలు లేరని, సిటీ నియోజకవర్గంలో 42 వార్డులు ఉంటే 30 మంది కూడా ధర్నాకు రాలేదని ఎద్దేవా చేశారు. ప్రజా క్షేత్రంలో ధర్నాలు చేసే నైతిక అర్హత వైసీపీకి లేదని మండిపడ్డారు. ఇకనైనా ధర్నాల నాటకం ఆపాలని హితవు పలికారు. ప్రజలకు అన్నీ తెలుసన్నారు. జగన్ ఇష్టానుసారం చార్జీలు పెంచి అప్పులు చేశారని, తాము అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. వైసీపీ తప్పిదాలను సరిదిద్ది కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతోందన్నారు. ఆరునెలల మా పాలన బాగుందని గర్వంగా చెబుతున్నాం. ఆరోగ్యకర, ప్రశాంత రాజమండ్రికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. ఈ ఆరు నెలల్లో నగరంలో పారిశుద్యం మెరుగు కోసం అనేక సంస్కరణలు తీసుకు వచ్చామని, దీనికి సంబంధించి నగరపాలక సంస్థకు ఛేంజ మేకర్ కాంక్లేవ్ పురస్కారం లభించిందని సంతోషం వ్యక్తం చేసి కమిషనర్, పారిశుద్ధ్య కార్మికులను అభినందించారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. నేరాల సంఖ్య గణనీయంగా తగ్గించగలిగామని చెప్పారు. మీ భద్రత మా బాధ్యత కార్యక్రమం చేపట్టామని, మహిళా రక్షక్ మహిళల కళాశాలల వద్ద ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. సారాపై ఉక్కు పాదం మోపాం. గతంలో వైసీపీ వారు ఇష్టారాజ్యంగా సారా వ్యాపారం చేశారు. మేం అధికారంలోకి వచ్చాక అరికట్టాం. సారా వ్యాపారం కొనసాగించుశకోడానికి మాకూ డబ్బు ఇస్తామని ఎరవేయాలని చూశారు. వారి ఆటలు సాగనివ్వడంలేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో నేరాలు బాగా పెరిగాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక బ్లేడు, గంజాయి బ్యాచ్ లు అరికట్టామన్నారు. పోలీసులు రౌడీ షీట్లు తెరిచారని తెలిపారు. కొందరిని నగరం నుంచి బహిష్కరణ చేశారని తెలిపారు. కొట్లాటలు, హత్యలు తగ్గాయని, ఆస్తి నేరాలు 10 శాతం, చీటింగ్ కేసులు 16 శాతం తగ్గాయన్నారు. ఎస్సీ, ఎస్టీ వేధింపు కేసులు 38 శాతం తగ్గాయన్నారు. రోడ్లపై గుంతలు పూడ్చడం వల్ల 14 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. నిరంతర నిఘాతో పోలీసు వ్యవస్థ నడుస్తోందని చెప్పారు. రాజమండ్రి సిటీలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నామని, భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా మూడు నెలలకు ఒకసారి 100 మందికి స్కిల్స్ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలో రూ. 69.31 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. ఈ ఆరు నెలల్లో రూ.9.5 కోట్ల పనులు పూర్తి, రూ.22.5 కోట్ల పనులు జరుగుతున్నాయని, మరి కొన్ని పనులు టెండర్ల దశలో ఉన్నాయని తెలిపారు. రివర్ ఫ్రంట్ టెండరు దశలో ఉందన్నారు. టెంపుల్ టూరిజం మొదలైందన్నారు. 2027 పుష్కరాలకు రాజమండ్రి అభివృద్ధి నెక్ట్ లెవెల్లో ఉంటుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వ్యాఖ్యానించారు. మా చిత్తశుద్ధిని, అభివృద్ధిని చూపిస్తామని చెప్పారు. వైసీపీ ఉన్న పెన్షన్లు తొలగిస్తే కూటమి ప్రభుత్వంలో కొత్త పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. చిరువ్యాపారులకు ముద్ర రుణాలు ఇప్పిస్తున్నామన్నారు. ఆరు నెలల్లో ఇన్ని చేశామని, మిగతా నాలుగున్నర సంవత్సరాల్లో ఇంకా ఎంతో చేయగలమన్న నమ్మకం ఉందన్నారు. మోడీ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందన్నారు. ఎన్డీయే వల్ల ఇదంతా సాధ్యం అవుతుందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కలయిక వల్ల అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకలు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా చేసుకోవాలని యువతకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచిం చారు. విలేకర్ల సమావేశంలో కూటమి నాయకులు కుడుపూడి సత్తిబాబు, కాశి నవీన్ కుమార్, వై శ్రీను, మజ్జి రాంబాబు, యెనుముల రంగబాబు, రెడ్డి మణేశ్వరరావు, బుడ్డిగ రాధా, నక్కా చిట్టిబాబు, కిలపర్తి శ్రీనివాస్, కడలి రామకృష్ణ, కంటిపూడి శ్రీనివాస్, కంటిపూడి రాజేంద్ర ప్రసాద్, బుడ్డిగ రవి దాస్యం ప్రసాద్, పిల్లి శ్యామ్, బాషా లిమ్రు, వీరా రాము పాల్గొన్నారు.

## “పల్లవెంకన్న నర్సరీ” లో నూతన సంవత్సర శోభ

ప్రజా భూమి, కడియం :




కడియంలో ప్రముఖనర్సరీ అయిన పల్లవెంకన్న నర్సరీలో పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేలాది మొక్కలతో అందమైన కూర్పును ఏర్పాటు చేశారు. నూతన సంవత్సరంతో పాటు సంక్రాంతి, రిపబ్లిక్ డే, ఉగాది, స్వాతంత్రం దినోత్సవం, దసరా వంటి వివిధ రకాల ప్రత్యేక సందర్భాలలో వన కూర్పును ఏర్పాటు చేయడంలో కడియం పల్ల వెంకన్న నర్సరీ పెట్టింది పేరు. అటువంటి నర్సరీలో 2025 కొత్త సంవత్సర శుభాకాంక్షలు సృజనాత్మకంగా అందించారు. హ్యాపీ న్యూ ఇయర్ 2025 అంటూ అక్షరామాలను మొక్కలతో అలం కరించారు. పల్ల వెంకన్న నర్సరీ రైతు పల్ల సత్యనారాయణమూర్తి (సత్తిబాబు)కుమారులు నర్సరీ యువ రైతులు పల్ల వెంకటేష్, వినయ్ ల పర్యవేక్షణ లో తీర్చిదిద్దారు. పూలసోయగాలతో అద్భుతంగా సుందరీకరించిన ఈ కూర్పు చూపర్లను ఆకట్టుకుంటుంది. వేల మొక్కలతో నాలుగు రోజులపాటు దాదాపు 50 మంది కార్మికులు శ్రమించి ఈ ఏర్పాట్లు చేసినట్లు నర్సరీ యాజమాన్యం తెలిపారు.

ప్రజాభూమి
ఏలూరు

# కేతవరంలో విజయవంతంగా పెన్షన్లు పంపిణీ

ప్రజాభూమి,టి.నరసాపురం.



మండలంలోని కేతవరం గ్రామంలో 205 మందికి సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు జయ్యు వరపు శ్రీరామ్మూర్తి తెలిపారు. వృద్ధాప్య, దివ్యాంగుల, వితంతు తదితర పెన్షన్లు ప్రతి నెల ఇచ్చే ఒకటో తారీకు నకు ఒకరోజు ముందుగానే 31వ తేదీ మంగళవారం మధ్యాహ్నానికే పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలు, వృద్ధులు,ఇతర పెన్షన్ దారుల పట్ల అభిమానంతో, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఒకరోజు ముందుదనే పంపిణీ చేయిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు వరుసగా అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తున్నారని, వచ్చే ఉగాది నాటికి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా ప్రారంభించనున్నారని శ్రీరామ మూర్తి వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మరమ్మతులు, ఇతర అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువకులు, విద్యాశాఖ మాత్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నేతృ త్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో పైనిస్తుందని ఆయన అన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, తోపాటు లింగారెడ్డి నాగేశ్వరరావు, శ్రీను, జయవరపు వెంకటేశ్వరరావు,అద్దంకి రాంబాబు,గంటా బుజ్జిబాబు,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# నేడు జనసేన క్యాంప్ కార్యాలయం ప్రారంభం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయాన్ని జీలుగుమిల్లి మండలంలోని బర్రింకలపాడు గ్రామంలో బుధవారం ఉదయం 9:10 నిమిషాలకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంద ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కావున నియోజకవర్గంలోని కూటమి నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు, జన సైనికులకు వీర మహిళలకు పాల్గొనాలని ఆయన కోరారు.

# నాణ్యత ప్రమాణాలతో రోడ్లు వేయండి ఎమ్మెల్యే బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



గ్రామాలలో సిమెంట్ రోడ్లు నాణ్యత ప్రమాణాలతో వేయాలని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు.జీలుగుమిల్లి మండల కేంద్రంలో సీసీ రోడ్లు నాణ్యతను పరిశీలించినచేశారు.ఈ సందర్భంగా మండలంలోని ప్రతి సీసీ రోడ్ల కాంట్రాక్టర్లకు నాణ్యతలో ఎటువంటి లోటుపాటులు ఉండకూడదని, సీసీ రోడ్ల నిర్మాణమైన తరువాత నీటితో బాగా కూలింగ్ చేయా లని ఆయన అన్నారు.సంక్రాంతి నాటికి ప్రతి మండలంలోని సిసి రోడ్ల నిర్వహణ కార్యక్రమం పూర్తవాలని అధికారులను ఆదేశించారు.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

2 వ రోజు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షకు హాజరైన 277 మంది అభ్యర్థులు.తదుపరి పరీక్షకు అర్హత సాధించిన 184 మంది అభ్యర్థులు. పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు, ఈ రోజు కాకినాడ జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో మొదటి రోజు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్వయంగా పర్యవేక్షించారు.

# ద్విచక్ర వాహనాల సైలెన్సర్లలో మార్పులు చేసి.. శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న వాహనదారులపై డి.ఎస్.పి రఘువీర్ విష్ణు ఉక్కుపాదం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు డి.ఎస్.పి రఘువీర్ విష్ణు సూచనల మేరకు కాకినాడ ట్రాఫిక్ 1అండ్ 2 ఇన్స్పెక్టర్ రమేష్, డి రామారావు కాకినాడ నగరంలో మాడిఫైడ్ సైలెన్సర్లు, సెల్ఫోన్ డ్రైవింగ్, అతి వేగంగా డ్రైవ్ చేసిన, మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడ్ , చేసిన వారినిపెట్టుకుని ట్రాఫిక్ టు పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానా విధించి మరియు హెచ్చరించి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో ఆకతాయిలు ఎటువంటి అల్లరి పనులకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని సూచించారునూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని శ్రద్ధ కాలుష్యం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రైడింగులు వంటివి నిషేధించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.




# వర్క్ ఆర్డర్ లను యుద్ధ ప్రాతిపదికన తయారు చేయండి: ఎమ్మెల్యే బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



యుద్ధ ప్రాతిపదికన వర్క్ ఆర్డర్లను తయారు చేయాలని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అధికారులను ఆదేశించారు జీలుగుమిల్లి మండల ప్రజాపరిషత్ కేంద్రా కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు , జిల్లా కార్యదర్శి గద్దమనుగు రవి కుమార్పాల్గొన్నారు.ప్రభుత్వ సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులతో వారితో సమీక్షా జరిపి పెండింగ్ ఉన్న వర్కుని త్వరితగతిన బడ్జెట్ ఉంటే కంప్లీట్ చెయ్యాలని... మిగిలిన వర్కులు సంబందిం చిన రికార్డు ఇవ్వవలసింది గా అధికారులను ఆదేశించారు ...నా సాయశక్తుల సీఎం ని, డిప్యూటీ సీఎం కి ఏజెన్సీ అవసరాల తెలియపరిచి మన నియోజకవర్గానికి ఫండ్స్ వచ్చేలా కృషిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఏలూరు పార్లమెంట్ రైతు సంఘం ఉపాధ్యక్షులు ఉండవల్లి స్వామి సుందరం మాట్లాడుతూ ఫోటో కాలు పాటిస్తూ ముందుకు జరగాలని అన్నారు . వివిధ శాఖలలో లోటుపాట్లను గుర్తించి శాసనసభ్యులకు తెలియజేస్తే తగు చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు. జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, వివిధ శాఖ అధికారులు అధికారులు మరియు ప్రజాప్రతినిధులు నాయకులు మనమందరం ఒక కుటుంబంల కలిసి పనిచేద్దాం... మన నియోజకవర్గాని మంచి అభివృద్ధి వైపు నడుపుదాం అనిఅన్నారు.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము గారు,మండల అన్ని శాఖల అధికారుల పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలలో చెడు అలవాటులకు దూరంగా ఉండాలి.

## హితవు పలికిన ప్రజాసంఘాలు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



నూతన సంవత్సర వేడుకలలో యువత చెడు అలవాటులకు దూరంగా ఉండాలని పలు ప్రజా సంఘాలు హితవు పలికాయి. బుట్టాయ గూడెంలో మంగళవారం ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్ ) ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు ) ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యూ) సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, నూతన సంవత్సరం పేరుతో జరిగే మందు విందు చిందు రేవు పార్టీలకు యువత దూరంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇ..భూషణం ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు కె..పోతిరెడ్డి టి.బాబురావు, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు టి.సత్యవతి మాట్లాడుతూ కొత్త సంవత్సరం పేరుతో యువతీ యువకులు మద్యానికి డ్రగ్స్ కి గంజాయికి బానిసలుగా మారి, వారి విలువైన ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా పట్టణాల నుండి పల్లెల వరకు నేడు యదేచ్ఛగా మాదకద్రవ్యాలు అందుబాటులో ఉంటున్నాయని వాటిని నియంత్రించవలసినటువంటి ప్రభుత్వాలు పట్టించుకోకుండా వ్యవహరించడం జరుగుతుందని విమర్శించారు.విద్యార్థులు యువకులు అతిగా మద్యం సేవించడం, డ్రగ్స్ సేవించడం, మత్తులో అనేక అకృత్యాలకు పాల్పడు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, అత్యాచారాలు చేయడంజరుగుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ఉక్కు పాదంతో అణచివేయకుండా డోలానమాయంలో ఊగులాడు తున్నారని అన్నారు. దేశంలో విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత ముఖ్యంగా చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారనిఅన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రతి సంవత్సరం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన మౌలిక సౌకర్యాలు కల్పన చేకూర్చాలని, ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టాలనిడిమాండ్ చేశారు. మద్యం, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాల పైన ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలనిఅన్నారు. రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యాన్ని నిర్మూలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీస్థానిక పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ మీదుగా నెహ్రూ బొమ్మ సెంటర్ నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కట్ట నాగేశ్వరరావు, గుజ్జు రమేష్ బాబు, కొమరం నాగార్జున, శర్మయ్య,నడిపిరాజు, గంగక్క, పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి కి అధికారులు సహకరించాలి ఎమ్మెల్యే బాలరాజు

## ఎన్ ఆర్ జి ఎస్ ,హౌసింగ్ శాఖల పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఎనర్జీసీ హౌసింగ్ శాఖలు తమ పద్ధతి మార్చుకోకపోతే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు బాలరాజు అన్నారు. ఎన్ఆర్జిసి ఆధ్వర్యంలో తాటాకులగూడెంలో 10 లక్షల రూపాయలు అవకతవకలు జరిగితే ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. రికవరీ చేయను పక్షంలో అధికారుల నుండి వసూలు చేస్తామని ఆయన హెచ్చరించారు.మండల అన్ని శాఖల అధికారులు అభివృద్ధికి సహకరించాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో 22 శాఖలతో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశాన్ని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఫోక్స్ కమిటీ సభ్యులు గద్దం మణగు రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్యక్రమానికి ఎంపీడీవో కె వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. వివిధ శాఖల అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే సమీక్షించారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు సమీక్షలో వెల్లడించిన అంశాలపై స్పందించి సూచనలను అధికారులకు చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ హౌసింగ్ అధికారులు పనితీరును పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫోటో కాల్ విషయంపై కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమసుందరం మాట్లాడుతూ గ్రామస్థాయి ప్రతినిధులతో పాటు రాజకీయ నాయకులు కూడా సమావేశాలకు హాజరవడం వల్ల గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 2024-25 సంవత్సరానికి బిసి సేవా సహకార సొసైటి ద్వారా భౌతిక ఆర్థిక లక్ష్యాలను సిద్దం చెయ్యడం జరిగింది

## - కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి జిల్లా వెనుకబడిన కులాల కార్పొరేషన్ సంఘం అధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బీసీ కార్యాచరణ ప్రణాళిక కు సంబందించి భౌతిక లక్ష్యాలు 1879 యూనిట్స్, ఆర్థిక లక్ష్యాలు రూ.52 కోట్ల 46 లక్షలతో కార్యాచరణ రూపొందించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేసారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి, మినీ డైరీ యూనిట్స్, గొర్రెలు/మేకల పెంపకం యూనిట్లు,

3 నుండి 5 మంది సభ్యులతో కూడిన సమూహ కార్యాచరణ కింద మేదర %ం% కుమ్మరి/శాలివాహన్ కుటుంబాలకు ఆర్థిక సహాయం (ప్రతి సమూహానికి ) అందచేసే వివిధ కార్యక్రమాలని చేపట్టనున్నట్లు తెలిపారు.. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కార్యాచరణ ప్రణాళిక, టైమ్ లైన్స్ ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

తూర్పు గోదావరి జిల్లా పరిధిలో స్వయం ఉపాధి కార్యకలాపాలు కింద ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి 1229 యూనిట్స్ ఏర్పాటుకు మూడు స్లాబ్స్ కింద రూ.23 కోట్ల 32 లక్షల ఆర్థిక ప్రణాళికా సిద్ధం చేశామన్నారు. ఇందులో బ్యాంక్ లోన్ 50 శాతం సబ్సిడీ ఏ పి బి సి సి ఎఫ్ సి 50 శాతం కింద ప్రయోజనం చేకూర్చనున్నట్లు తెలియ చేశారు. స్వయం ఉపాధి పథకాన్ని (ఓ బి ఎం ఎం ఎస్ ) (ఆన్లైన్ బెనిఫియరీ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్) ద్వారా 3 స్లాబ్స్ లలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలియ చేశారు. 1వ స్లాబ్ రూ. 2.00 లక్షల వరకు, 2వ స్లాబ్ రూ.2.00 లక్షల నుండి రూ.3.00 లక్షలు మరియు 3 వ స్లాబ్ కింద యూనిట్ ఖరీదు రూ.3 లక్షల నుంచి రూ.5.00 లక్షల వరకు ప్రయోజనం చేకూర్చనున్నట్లు తెలియ చేశారు.

మినీ డైరీ యూనిట్లు కేటగిరిలో 449 యూనిట్స్ ఏర్పాటుకు రూ.5 లక్షల యూనిట్ ధర కింద రూ.22 కోట్ల 46 లక్షల ఆర్థిక ప్రణాళికా సిద్ధం చేశామన్నారు. ఇందులో బ్యాంక్ లోన్ 50 శాతం రూ 11.23 కోట్లు , ఏ బి సి సి ఎఫ్ సి సబ్సిడీ 50 శాతం కింద రూ.11.23 కోట్ల ప్రయోజనం చేకూర్చనున్నట్లు తెలియ చేశారు.

గొర్రెలు/మేకల పెంపకం యూనిట్లు కేటగిరిలో 56 యూనిట్స్ ఏర్పాటుకు రూ.2 లక్షల యూనిట్ ధర కింద ఈ ఆర్థిక సంవత్సరం లో రూ. ఒక కోటి 12 లక్షల తో ఆర్థిక ప్రణాళికా సిద్ధం చేశామన్నారు. ఇందులో బ్యాంక్ లోన్ 50 ఎఫ్ రూ.55 లక్షల ఆరవై వేలు , ఏ బీసీసీఎఫ్ సి సబ్సిడీ 50 శాతం కింద రూ.56 లక్షల మేర ప్రయోజనం చేకూర్చనున్నట్లు తెలియ చేశారు.మేదర అండ్ కుమ్మరి/శాలివాహన్ కుటుంబాలకు ఆర్థిక సహాయం (ప్రతి సమూహానికి 3 నుండి 5 మంది సభ్యులతో కూడిన సమూహ కార్యాచరణ కేటగిరిలో 121 యూనిట్స్ ఏర్పాటుకు రూ.3 లక్షల యూనిట్ ధర కింద రూ.3 కోట్ల 64 లక్షలతో ఆర్థిక ప్రణాళికా సిద్ధం చేశామన్నారు. ఇందులో బ్యాంక్ లోన్ 50 శాతం రూ ఒక కోటి 82 లక్షలు , ఏ పి బి సి సి ఎఫ్ సి సబ్సిడీ 50 శాతం కింద రూ. ఒక కోటి 82 లక్షల మేర ప్రయోజనం చేకూర్చనున్నట్లు తెలియ చేశారు.

జెనరిక్ మెడికల్ ఫార్మసీ యూనిట్లుకేటగిరిలో 24 యూనిట్స్ ఏర్పాటుకు రూ.8 లక్షల యూనిట్ ధర కింద రూ.ఒక కోటి క 92 లక్షల తో ఆర్థిక ప్రణాళికా సిద్ధం చేశామన్నారు. ఇందులో బ్యాంక్ లోన్ 50% రూ.96 లక్షలు , %ఞాదీజ-జఖీజ% సబ్సిడీ 50% కింద రూ.96 లక్షలు ప్రయోజనం చేకూర్చనున్నట్లు తెలియ చేశారు. ప్రస్తుత 2024-25 మార్చి నాటికి ఆయా వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు మార్గదర్శకాలు, సమయ షెడ్యూల్ మరియు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ పోర్టల్ వివరాలు త్వరలో తెలియ చెయడం జరుగుతుందని కలెక్టరు వెల్లడించారు.

## మద్యం మత్తులో వాహనం నడిపితే చర్యలు తప్పవు

### కోటనందూరు ప్రజలకు ఎస్ఐ హెచ్చరికలు




ప్రజాభూమి, కోటనందూరు

నూతన సంవత్సర వేడుకలు పేరుతో మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని కోటనందూరు ఎస్ఐ టి.రామకృష్ణ హెచ్చరిం చారు. ఎటువంటి అవాచనీయ ఘటనలు జర క్కుండా రాత్రి పెట్రోలింగ్ గస్తిని ముమ్మరం చేస్తామన్నారు. యువత రోడ్లపై మద్యం తాగి వాహ నాలు నడపటం, పార్టీలు నిర్వహిస్తూ ప్రజల్ని ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంత వాతావరణంలోసెలబ్రేషన్ చేసుకోవాలని తెలియచేసారు

## ఘనంగా టిడిపి యువ నాయకుడు రమేష్ పుట్టినరోజు వేడుకలు



ప్రజాభూమి గండేపల్లి

మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో గ్రామ టిడిపి యువ నాయకుడు సుంకువల్లి రమేష్ పుట్టినరోజు వేడుకలు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమాటి కాశి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంపటి రాజు, ఇప్పర్ల బాబి, రెడ్డి సుబ్బారావు, వేంపాటి సతీష్, పసుమర్తి సుబ్రహ్మణ్యం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేట నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం ప్రజలందరికీ మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఈ సంవత్సరం అంతా ప్రజలందరూ సంతోషకరమైన, ఆరోగ్యకరమైన,మేలుకరమైన జీవించాలని అభిలషించారు .గత ఐదు సంవత్సరాలు నా వెన్నంటే ఉండి జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడపడానికి నాకు అవకాశం ఇచ్చిన ప్రజలకు నా వెన్నంటే ఉండి నన్ను ప్రోత్సహించిన వైసీపీ పార్టీ శ్రేణులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మాట్లాడారు .జగ్గంపేట లో తన కార్యాలయంలో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజాపయోగ కార్యక్రమాలకు నా వంతు ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని మాట్లాడుతూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సాల్మన్ రాజ్ మాస్టర్ కు ఘనంగా పదవి విరమణ వీడ్కోలు



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా పని చేస్తూ పదవి విరమణ పొందుతున్న సాల్మన్ రాజు సేవలు మరువలేని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భం గా మండలం లోని రాజపూడి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం %ంజం% అప్పలరాజు మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఉన్నత పదవులకు చేరుకొని పదవి విరమణ పొందుతున్న సాల్మన్ రాజు మాస్టారుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజపూడి పాఠశాల కి సౌండ్ బాక్స్ బహుకరించారు. ఈ సందర్భం గా సాల్మన్ రాజు మాట్లాడుతూ ఏలేశ్వరం , జగ్గంపేట , కిర్లంపూడిలో ఉపాధ్యాయుడు గా పని చేసిన అనంతరం ప్రధానోపాధ్యాయులు గా రాజపూడి చేరుకున్నట్లు తెలిపారు. తన సర్వీస్ 35 సంవత్సరాల 3 నెలల 9 రోజులు జరిగిందన్నారు. నాకు సహకరించిన తన పాఠశాల సిబ్బంది కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా ఇక నుంచి తన జీవితం ప్రజా సేవకి అంకితం చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వై ఎస్ అప్పలరాజు , రాజపూడి గ్రామ సర్పంచ్ బూసాల విష్ణు మూర్తి లు రేకా బులి రాజు , ఊయ్యూరి నాని , అచ్యుత రామయ్య , బుల్లబ్బు , పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీను , యూటిఎఫ్ నాయకులు , రిటైర్డ్ ఉపాధ్యాయ ఉద్యోగులు , తదితరులు పాల్గొన్నారు

నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లువిరియాలి..

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



మరో నవవసంతంలోకి అడుగుపెడుతున్న శుభవేళ జిల్లా ప్రజలందరి జీవితాల్లో ఆనంద, సుఖసంతోషాలు వెల్లువిరియాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ ఆయన శు భాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా ప్రజలకు ఈ నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో కాకినాడ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుంచేందుకు తమ తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

## పరిశ్రమలు,ఫ్యాక్టరీలలో 75% లోకల్ వాళ్లకే ఉద్యోగాలు కల్పించాలి ....

### ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లాలో ఉన్న పరిశ్రమల్లో ఫ్యాక్టరీస్ లోఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిమెంట్ ఆఫ్ లోకల్ కాండిడేట్స్ ఇన్ ది ఇండస్ట్రీస్/ ఫ్యాక్టరీస్ యాక్ట్ , 2019 చట్టం ప్రకారం 75శాతం లోకల్ వాళ్లకే ఉద్యోగాలు కల్పించాలి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కు ప్రజా సంఘాల ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హసీన్ షరీఫ్,ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జింగి సుధాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిమెంట్ ఆఫ్ లోకల్ కాండిడేట్స్ ఇన్ ది ఇండస్ట్రీస్/ ఫ్యాక్టరీస్ యాక్ట్ , 2019 చట్టం గత ప్రభుత్వం స్థానిక యువతి యువకులకు తమ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పరిశ్రమలు ఫ్యాక్టరీల్లో 75 శాతం లోకల్ వాళ్ళకి ఉద్యోగాలు కల్పించాలని ఒక చట్టాన్ని చేసింది అన్నారు. అయితే ప్రస్తుత ప్రస్తుత ప్రభుత్వం ఇటువంటి వాటిపై దృష్టి సారించడం లేదని ఆ చట్టాన్ని పక్కకు




పెట్టిందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వంమరియు కంపెనీ రెండు కలిసి లోకల్లో వచ్చిన మరికంపెనీలోఉద్యోగం అవకాశాలు కల్పించేలాగా చూడాలని తెలిపారు.,ప్రతి త్రైమాసిక కాలపరిమితి లో కంపెనీ కి సంబంధించిన జాబితాను తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి అని ఒక నోడల్ ఏజెన్సీ సంస్థ ఈ పని చేయాలని చట్టం చెబుతుంది. దీన్ని పెడచెవిన పెట్టి కొన్ని ఫ్యాక్టరీస్ వారు ఇతర రాష్ట్రాల వారికి అవకాశం కల్పిస్తున్నారని అటువంటి వారిపై ప్రభుత్వం కూడా ఈ చట్ట ప్రకారం అనుసరించి కంపెనీ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకొని ఖచ్చితంగా అమలు జరిపేలాగ దృష్టి సారించాలి. అంతేకాక. అత్యధికంగా కాకినాడ జిల్లాలో ఉన్న కంపెనీలల్లో ఇతర రాష్ట్రల వారే ఉన్నారు అని , స్థానికులకు అవకాశం లేవని తెలుస్తుంది. ఇప్పటికే చాలా మందియువకులు అత్యధిక శాతం వలస వెళ్లిపోవడం లేదా ఉద్యోగాలు లేక మద్యం మత్తు పదార్థాలకు బానిసలుగా మారడం వంటి దుర్ఘటనలు చోటు చేసుకుంటున్నాయి అందుకే ఈ చట్టం అమలు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పర్చాలని మేము ప్రభుత్వాన్ని మీడియా ద్వారా తెలియజేస్తున్నామన్నారు

ఈ కార్యక్రమంలో మాజీ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జింగి సుధాకర్, ఆశ్రయ వికలాంగుల సమైఖ్య అధ్యక్షులు సురేష్ , సేవా భారతి సంస్థ చైర్మన్ సైఫుల్లా, కాకినాడ సేవా సమితి సభ్యులు చిన్ని, ప్రజాస్వామ్య వాదులు కరీముల్లా, లాల్ మొహమ్మద్, నరేష్, నరసింహ మూర్తి , శ్యామ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో బంగారు పతకం సాధించిన జగ్గంపేటకు చెందిన సీరపు హరిప్రియ రెడ్డి, రజితం సాధించిన సీరపు జస్వంత్ రెడ్డి

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ స్కూల్ లో ఐదో తరగతి చదువుతున్న సీరపు హరి ప్రియ రెడ్డి, తమిళనాడులోని కోయంబత్తూర్ సిటీలో 62వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ ప్రథమ బహుమతి గోల్డ్ మెడల్ సాధించిన హరిప్రియ రెడ్డిని, ఆమె సోదరుడు ఏడో తరగతి చదువుతున్న సీరపు జస్వంత్ రెడ్డి రజితం సాధించారు. వారిని స్థానిక రావులమ్మ నగర్ లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అభినందించి ఆశీస్సులు అందించారు. అక్కడ జరిగిన క్రీడా పోటీల గురించి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ మా ఆత్మీయుడు టిడిపి వీరాభిమాని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి కుమార్తె, కుమారుడు జాతీయస్థాయిలో క్రీడల్లో రాణిస్తూ ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకువచ్చారని తండ్రి లేకపోయిన వారి తల్లి చక్కగా వారిని చదివిస్తూ క్రీడల్లో కూడా రాణించే విధంగా శిక్షణ ఇప్పిస్తూ జాతీయస్థాయిలో క్రీడల్లో రాణిస్తూ బంగారు పతకం, రజిత పథకం సాధించిన హరిప్రియ రెడ్డి, జస్వంత్ రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో కూడా మరెన్నో పథకాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి



భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, ఎస్సై టి రఘునాథరావు,సిరపు బాలు రెడ్డి, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈరోజు కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ గారు హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది. ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆకలి అని అడిగిన వాళ్లకు లేదు అనకుండా డొక్క సీతమ్మ గారు అన్నం పెట్టారు అని, డొక్కా సీతమ్మ గారిని మా నాయకులు పవన్ కళ్యాణ్ గారు ఆదర్శం గా తీసుకుని ఆకలి అన్నవారికీ అన్నం పెడుతున్నారని, అలాంటి ఆదర్శ నాయకుడిని మేము కూడా ఆదర్శంగా తీసుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మరిసే రామకృష్ణ,రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు, సత్తి సోమరాజు,మిరియాల



గాంధీ,అరినే రాజేష్,కాకిలేటి బాబ్జి,కాయల మణికంఠ,గంధం శ్రీనివాస్,కనకరాజు,రేపూరి శ్రీను, : మణివీర,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారికీ ఎన్ని సౌకర్యాలు ఏర్పాటుపై ఎమ్మెల్యే సత్యప్రభ ఎన్డీఏ శ్రేణులు పరిశీలన.






ప్రజా భూమి ప్రత్తిపాడు

నూతన సంవత్సర వేడుకలను వైభవంగా నిర్వహించాలని ప్రత్తిపాడులో ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ ఇంటి వద్ద ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నవి. ఈరోజు యం,యల్,ఏ సత్యప్రభ నూతన సంవత్సర ఏర్పాట్లను ఎన్డీఏ శ్రేణులతో కలిసి పరిశీలించారు. సభా వేదిక, సభా ప్రాంగణం, భోజనం వడ్డించే స్టాల్స్, వాహనాల పార్కింగ్ మరి ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే ప్రతి ఒక్కరికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె పార్టీ కేడర్ కు ఆదేశించారు..

ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు పరుపుల రాజా అభిమానులకు ఎన్ డి ఏ కూటమి నేతలకు ఈ సందర్భంగా ఆమె క్రిస్టమస్ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పర్వత సురేష్ ఇతర నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. బుధవారం జరగనున్న నూతన సంవత్సర వేడుకలకు ప్రత్తిపాడులోఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాము అని సురేష్ అన్నారు.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారు , పూలదండలు బొకేలకు బదులు పెన్ను పుస్తకాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, పర్వత సురేష్,నగర పంచాయతీ నాయకులు బొదిరెడ్డి గోపి,కొమ్ముల కన్నబాబు,గొంతిన సురేష్,యాల జగదీష్, పలివెల శ్రీను, పోలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### భావి భారత శాస్త్ర వేత్తలు మీరే కావాలి..- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

## - మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రారంభం

ప్రజా భూమి రాజమహేంద్రవరం :

పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు శాస్త్ర విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంచుకోవాలని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విద్యార్థుల కోరారు. స్థానిక ఎస్ కే వి టి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఈ ఉదయం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ నిన్ననే మన రాష్ట్రానికి చెందిన శ్రీహరికోట శాస్త్రవేత్తలు పిఎస్ఎల్వి సి 60 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించారని, ఈ ప్రయోగంతో మన దేశ కీర్తి ప్రతిష్టలు మరో మైలురాయిని దాటాయన్నారు. విద్యార్థి నిత్య అన్వేషిగా కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపన తో ఉండాలని, శాస్త్ర విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంపొందించడానికే ఈ విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయి అన్నారు. అనంతరం సైన్స్ ఫెయిర్ ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రతి ప్రదర్శన నూ ఎంతో ఆసక్తిగా తిలకించి, కొందరికి సూచనలు కూడా ఇచ్చారు. ముఖ్యం గా సోలార్ పవర్ గురించి, రోడ్ ప్రమాదాల నివారణ, నదీ కాలుష్యాన్ని తొలగించే యంత్రం.. జాంపేట లూదరన్ హై స్కూల్ 8వ తరగతి



విద్యార్థి జి యస్వంత్ కుమార్ రైతులకు కోతుల బెడద తప్పించేందుకు తక్కువ ఖర్చుతో తయారు చేసిన కోతులను భయపెట్టి పారద్రోలే యంత్రం ఆకట్టుకుంది. అయితే.. ఇటువంటి ప్రయోగాలు చేసేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు

అర్బన్ రేంజ్ డి ఐ బి దిలీప్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఉత్తమ మైన వాటిని ఇక్కడ ప్రదర్శించారని, ఇక్కడ ఎంపికైన ప్రదర్శనలు జనవరి 4వ తేదీన శ్రీ సత్యసాయి గురుకులంలో జరిగే జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొంటాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుని డిఐ సైన్స్ ఫెయిర్ మెమెంటో తో సత్కరించారు. ఎస్ కె వి టి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్ వి ఎమ్ సుబ్రహ్మణ్యం, పాఠశాల ఎస్ ఎమ్ సి చైర్మన్ ఎమ్ దుర్గా ప్రసాద్, 5వ వార్డ్ ఇన్ ఛార్జి గిరిజ, సి ఆర్ ఎమ్ టి లు జయంతి శాస్త్రి,జె శ్రీనివాసరావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసాపింఛన్లు పంపిణీ చేసిన మంత్రి సుభాష్!

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం మండలం చోడవరం గ్రామంలో మంగళ వారం లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అందజేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన జనవరి 1 న ఇవ్వాల్సిన పింఛన్లు ఒకరోజు ముందుగానే పంపిణీ చేసారు.దీంతో ముందుగా పింఛన్లు అందజేయడం పట్ల పింఛనుదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలోరామచంద్రపురం ఎంపీడీవో పద్మజ్యోతి, పంచాయతీ కార్యదర్శులు త్రినాధ్, ప్రజా ప్రతినిధులు , కూటమి శ్రేణులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో మంత్రి సుభాష్.

ప్రజాభూమి, రామచంద్రపురం.



2005 నూతన సంవత్సరం పురస్కరించుకుని బుధవారం రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో వి ఎస్ ఎం కాలేజీ ప్రాంగణం నందు ఉండనున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సభాష్ కార్యాలయంనుండి ఒక ప్రకటన విడుదల చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు గమనించాలని కోరారు. ఉదయం 7:30 గంటల నుంచి రామచంద్రపురంలోని విఎస్ఎం కళాశాల ప్రాంగణంలో అందుబాటులో ఉంటారని మధ్యాహ్నం అక్కడే కళాశాల ప్రాంగణంలో వచ్చిన వారందరికీ విందు ఏర్పాటు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు.

## నియోజకవర్గంలో పలుచోట్ల డొక్కా సీతమ్మ ఆసరా పంపిణీ!

ప్రజాభూమి ,రామచంద్రపురం.



శ్రీ పోలిశెట్టి లక్ష్మీ సుబ్బా రావు మెమోరియల్ ఛారి టబుల్ ఫౌండేషన్ ద్వారా పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో శ్రీమతి డొక్కా సీతమ్మ ఆసరా పథకం తరపున నియోజకవర్గంలో పలుచోట్ల ఆసరా సర్కుల పంపిణీ చేశారు.రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండలంలో గొట్టు సూరయ్య, చేగొండి గంగాభవాని, కుసిపే చంద్రమ్మ, కుటుంబాలకు, కాజులూరు మండలంలో పోతురాజు చంద్రశేఖర్, మేడపాటి అర్జమ్మ,ఖండవల్లి చిన్న సుబ్బారావు, కుటుంబాలకు, రామ చంద్రపురం మండలంలోఆలపాటి సూరమ్మ, గోళ్ల నేరెళ్ల, మొర్త గంగమ్మ, సిద్ధాల రాజారావు, కందులపాలెం కుక్కల కుమారి, కుటుంబాలకు, రామచంద్రపురం పట్టణంలో గొల్లపల్లి అప్పా యమ్మ, తదితర చోట్ల మరణించిన వారి కుటుంబ సభ్యులను ట్రస్ట్ ఛైర్మెన్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు జనసేన పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ , నియోజకవర్గం ట్రస్ట్ కోఆర్డినేటర్ గుబ్బల శ్రీనివాస్, పోలిశెట్టి పెదబాబు లు పరామర్శించి వారికి ట్రస్ట్ ద్వారా నిత్యావసర సరుకులు అందజేశారు జనసేన నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలు విజయవంతం!

ప్రజాభూమి ,రామచంద్రపురం.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన బుధవారం జిల్లా స్థాయి క్రీడా పోటీలు విజయవంతంగా ముగిసాయి. అతిథులుగా మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి , మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అంబటి భవానిలు పాల్గొన్నారు .క్రాస్ కంట్రీ రన్:10కె.ఎం,8కె.ఎం.,6కె.ఎం,2కె.ఎం, పురుషులు స్త్రీలు, బాలబాలికలను ప్రారంభించారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారులు జనవరి 5న పశ్చిమగోదావరి జిల్లా తణుకులో జరుగు పోటీలకు ఎంపికయ్యారని జిల్లా అథ్లెటిక్ సెక్రటరీ రవితేజ ,అథ్లెటిక్ కోచ్ ప్రసాద్ రెడ్డి , ఆర్గనైజింగ్ సెక్రటరీ అప్పన్న , కోఆర్డినేటర్ సురేష్ , వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ సత్యనారాయణ , ఏ.వీ.వీ సత్యనారాయణ , జగదీష్ ,యోగ మాస్టర్ అబ్బు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు క్రీడాకారులకు అభినందించారు.

## రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ కార్యవర్గంలో ఇద్దరు 'పురం' వాసులకు చోటు

### -ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శిగా వేణుగోపాల్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర అన్ ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల యజమానుల నూతన కార్యవర్గంలో ఇద్దరు హిందూపురం ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులకు చోటు దక్కింది. హిందూపురానికి చెందిన పాంచజన్య బ్రిలియంట్స్ఉన్నత పాఠశాల అధ్యక్షులు పి.ఎస్. శ్రీనివాసులు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, వేణు విద్యా విహార్ పాఠశాల అధ్యక్షులు వేణుగోపాలు రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. ఇటీవల విజయవాడ కేఎల్ యూనివర్సిటీలో రాష్ట్ర అన్ ఎయిడెడ్ ప్రైవేటు యాజమాన్యాల నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ మేరకు పిఎస్ శ్రీనివాసులు, వేణుగోపాల్ కు రాష్ట్ర కార్య వర్గంలో స్థానం కల్పిస్తూ రాష్ట్ర ప్రతినిధులు ప్రకటించారు. హిందూపురానికి చెందిన వీరిద్దరూ రాష్ట్ర కమిటీకి ఎంపిక కావడం పట్ల ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్య క్షులు ఎస్. రియాజ్, కార్యదర్శి గౌస్ బాషా, కోశాధికారి శ్రీకాంత్ తదితర కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పిఎస్ శ్రీనివాసులు, వేణుగోపాల్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమించిన అందులో నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకోబడతాయని మంగళవారం ముదిగుబ్బ తహసిల్దార్ నారాయణస్వామి పేర్కొన్నారు. ముఖ్యంగా గుంజేపల్లి పొలంలో సర్వేనంబర్ 826, 1190-1, 1190-3 కస్తూర్బాయ్ కాలనీ) లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన శిక్ష అర్హుల్ అవుతారని హెచ్చరించారు. ఆర్డీవో ఆదేశాల మేరకు కాలనీలో ఇదివరకే చేపడుతున్న నిర్మాణాలను నిలిపివేసేమన్నారు. అందులో ఫ్యూచర్ నీడ్స్, మినీ స్టేడియం స్థలాల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన ఆక్రమించిన కేసులు నమోదు చేయబడతాయని సూచించారు. ఈకాలనీలో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాల అక్రమాలపై ప్రజాభూమి లో పలుమార్లు వచ్చిన కథనాలకు స్పందించి ధర్మవరం ఆర్డీవో మహేష్ సోమవారం పరిశీలించిన విషయం విధితమే.

## 2024-25 సంవత్సరానికి బిసి సేవా సహకార సొసైటి ద్వారా భౌతిక ఆర్థిక లక్ష్యాలను సిద్ధం

### - కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి జిల్లా వెనుకబడిన కులాల కార్పొరేషన్ సంఘం అధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బీసీ కార్యాచరణ ప్రణాళిక కు సంబందించి భౌతిక లక్ష్యాలు 1879 యూనిట్స్, ఆర్థిక లక్ష్యాలు రూ.52 కోట్ల 46 లక్షలతో కార్యాచరణ రూపొందించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేసారు.

రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి, మినీ డైరీ యూనిట్స్, గొర్రెలు/మేకల పెంపకం యూనిట్లు, 3 నుండి 5 మంది సభ్యులతో కూడిన సమూహ కార్యాచరణ కింద మేదర %఑% కుమ్మరి/శాలివాహన్ కుటుంబాలకు ఆర్థిక సహాయం (ప్రతి సమూహానికి ) అందచేసే వివిధ కార్యక్రమాలని చేపట్టనున్నట్లు తెలిపారు.. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కార్యాచరణ ప్రణాళిక, టైమ్ లైన్స్ ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.తూర్పు గోదావరి జిల్లా పరిధిలో స్వయం ఉపాధి కార్యకలాపాలు కింద ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి 1229 యూనిట్స్ ఏర్పాటుకు మూడు స్లాబ్స్ కింద రూ.23 కోట్ల 32 లక్షల ఆర్థిక ప్రణాళికా సిద్ధం చేశామన్నారు. ఇందులో బ్యాంక్ లోన్ 50 శాతం సబ్సిడీ ఏ పి బి సి సి ఎఫ్ సి 50 శాతం కింద ప్రయోజనం చేకూర్చునున్నట్లు తెలియ చేశారు. స్వయం ఉపాధి పథకాన్ని (ఓ బి ఎం ఎం ఎస్ ) (ఆన్‌లైన్ బెనిఫియరీ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్) ద్వారా 3 స్లాబ్స్ లలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలియ చేశారు. 1వ స్లాబ్ రూ. 2.00 లక్షల వరకు, 2వ స్లాబ్ రూ.2.00 లక్షల నుండి రూ.3.00 లక్షలు మరియు 3 వ స్లాబ్ కింద యూనిట్ ఖరీదు రూ.3 లక్షల నుంచి రూ.5.00 లక్షల వరకు ప్రయోజనం చేకూర్చనున్నట్లు తెలియ చేశారు.

మినీ డైరీ యూనిట్లు కేటగిరిలో 449 యూనిట్స్ ఏర్పాటుకు రూ.5 లక్షల యూనిట్ ధర కింద రూ.22 కోట్ల 46 లక్షల ఆర్థిక ప్రణాళికా సిద్ధం చేశామన్నారు. ఇందులో బ్యాంక్ లోన్ 50 శాతం రూ 11.23 కోట్లు , ఏ బి సి సి ఎఫ్ సి సబ్సిడీ 50 శాతం కింద రూ.11.23 కోట్ల ప్రయోజనం చేకూర్చనున్నట్లు తెలియ చేశారు. ప్రస్తుత 2024-25 మార్చి నాటికి ఆయా వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు మార్గదర్శకాలు, సమయ షెడ్యూల్ మరియు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ పోర్టల్ వివరాలు త్వరలో తెలియ చెయడం జరుగుతుందని కలెక్టరు వెల్లడించారు.

## నటుడు నారాయణమూర్తి యాట్ల పుట్టినరోజు శుభాకాంక్షలు!

ప్రజాభూమి, రామచంద్రపురం.



ప్రముఖ బిసి నాయకుడు,సినీనటుడు, నిర్మాత, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి 71వ జన్మదినం సంధర్భంగా నియోజకవర్గం ఎం.బీ.సీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు చరవాణి ద్వారా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తోపాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ మార్కు నాగేశ్వరావు బుధవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రౌతులపూడి మండలం లోని మల్లంపేట గ్రామంలో 1953 డిసెంబర్ 31 న జన్మించిన నారాయణమూర్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా యాట్ల మాట్లాడుతూ బిసి కుల వృత్తులకు సంబందించిన సినిమాలు నిర్మించారని,ద్రాక్షారామంలో మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు విగ్రహాలను ఆయనే ఆవిష్కరించారని తెలిపారు.

## తూర్పు గోదావరి జిల్లా ప్రజలకి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకి, అనధికారులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు

### - కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



నూతన సంవత్సర దినోత్సవాన్ని, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకి, అనధికారులకు మంగళవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుభాకాంక్షలు తెలియ చేశారు.ఈ సందర్భంగా కలెక్టరు తన సందేశంలో నూతన సంవత్సర వేళ అందరి కుటుంబాల్లో సంతోషాలు వెల్లి విరవాలని, ఆరోగ్యంతో వర్ధిల్లాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ చేస్తూ న్నట్లు పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సర వేళ విద్యార్థులు అందరూ చక్కగా చదువుకుని6, మార్చి నెలలో రాసే పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని అభిలాష వ్యక్తం చేశారు. విద్యార్ధులు భవిత, భవిష్యత్తుని చక్కగా ఉండాలనీ ప్రభుత్వం అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు, వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో మంచి పౌరులుగా, వ్యక్తులుగా ఎదగాలనీ , ఆమేరకు తమ వంతుగా కృషీ చెయ్యాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## రేషన్ డీలర్ల నియమక ఉత్తర్వులు

### కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత వెల్లడి

ప్రజా భూమి కొవ్వూరు



తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు డివిజన్ పరిధిలో చౌకధరల దుకాణం యొక్క డీలరు రాజీనామా/ మరణము వలన ఇప్పటివరకు గుర్తించిన ఖాళీలనుమరియు రేషను కార్డుల సర్దుబాటు వలన క్రొత్తగా ఏర్పడిన ఖాళీలను శాశ్వత ప్రాతిపదికన డీలర్లను నియమించుటకు నోటిఫికేషన్ జారి చేయడమైనదని కొవ్వూరు రెవిన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సదరు డీలర్ల ఎంపిక వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ద్వారా జరుగును. కావున ఆసక్తి గల అభ్యర్ధుల నోటిఫికేషన్ లో పొందుపరచిన నిబంధనలకు లోబడి తమ దరఖాస్తులనుసంబంధిత తహశీల్దారు వారి కార్యాలయం నందు గానీ లేదా రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, కొవ్వూరు నందు గానీ నేరుగా 10 తేది సాయంత్రం 5 గంటల లోపు అందచేయవలెను. నోటిఫికేషన్ వివరములు మరియు దరఖాస్తు కావలసిన వారు సంబంధిత తహశీల్దారు వారి కార్యాలయములో కానీ లేదా రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, కొవ్వూరు వారి కార్యాలయములో కానీ, కార్యాలయపు పని వేళలలో పొందవచ్చునని ఆర్డీవో తెలియ చేశారు.

## కిశోరి- వికాసంపై అవగాహన!

ప్రజాభూమి, రామచంద్రపురం



. రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి కిషోర్ వికాస శిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం సిపిడిఓ వి.మాహలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, కౌమారదశ సంరక్షణ, ఆరోగ్య పోషకాహారం, లింగ వివక్షత వంటి విషయాలపై అవగాహన కల్పించారు.




ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబటి భవాని, ఎంపీడీవో కె.పద్మక్షితి, చైల్డ్ కోఆర్డినేటర్ శ్రీనివాసు, సిడబ్ల్యుసి కమిటీ జై సంతోష్ కుమారి , మెడికల్ ఆఫీసర్ ఎన్ .ప్రశాంతి, ప్రసన్న, ఎంఈఓ వీ. నాగేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కళ్యాణి ,సూర్యవతి, నాగమణి,సచివాలయం సిబ్బంది, అంగనవాడి ,స్కూల్ టీచర్లు, తదితరులు హాజరయ్యాయి

## సైద్ధాంతిక విధానంలో కాకుండా, ఆచరణాత్మక విధానం

### జిల్లాలో వ్యవసాయ రంగంలో అధిక దిగుబడుల లక్ష్యంగా పనిచేయాలి
### పంటల మార్పు ద్వారా మేలైన సాగు విస్తీర్ణం సాధ్యం
### - కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రానున్న రబీ సీజన్లో విజన్ డాక్యుమెంటరీ అనుసరించి క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు ఫలితాల్ని ప్రతిబింబించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు తో కలిసి ప్రస్తుత రబీ సీజన్ పంటల సాగు విస్తీర్ణం, కార్యాచరణ ప్రణాళిక పై క్షేత్ర స్థాయి అధికారులతో అంశాల వారీగా సమీక్ష నిర్వహించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వ్యవసాయ విధానంలో మార్పులు, పంట మార్పు, ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచడం, అంతర పంటలు సాగు చేపట్టడం ద్వారా మరింత సమర్థవంతంగా వ్యవసాయ దిగుబడులు సాధించడంపై దృష్టి పెట్టాలనీ స్పష్టం చేశారు.

తూర్పు గోదావరి జిల్లాలో వ్యవసాయ విధానంలో మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు విజన్ డాక్యుమెంటరీ రూపొందించడం జరిగిందనీ, వాటిని ఆచరణ సాధ్యం చెయ్యడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించడం కోసం సైద్ధాంతిక విధానంలో కాకుండా, ఆచరణాత్మక విధానం లో ఉండాలన్నారు. పసల్ బీమా యోజన పథకం అమలు లో తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రబీ సీజన్లో మరింత సమర్ధవంతంగా పనితీరు చూపడం ద్వారా రైతులకి మేలు కలుగచేసే విధానం పై అధ్యయనం చేసి ఆమేరకు క్షేత్ర స్థాయిలో ఫలితాలను సాధించాలని గతంలో కోరడం, ఆమేరకు విజన్ డాక్యుమెంటరీ సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. రానున్న వ్యవసాయ శాఖ సమీక్షలో ఆరు అంశాల ప్రగతి వివరాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. పంట రుణాలు, సీసీఆర్సి కార్డు దారులకు రుణాలు, పంటల మార్పు , ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం , పంటల మార్పు , డ్రోన్స్ వినియోగం , పసల్ బీమా యోజన పథకం కింద ఋణ గ్రహీతలు, రుణాలు పొందని వారికి బీమా సౌకర్యం కల్పించడం పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గతంలో రుణాలు తీసుకున్న వారి ద్వారా రుణాలు చెల్లింపులు జరిపి, కొత్తగా రుణాలు అందజేయాల్సి ఉందన్నారు. రుణాలు మంజూరులో వెనుకబాటు పై కలెక్టరు అసహనం వ్యక్తం చేస్తూ, వ్యవసాయ సహాయ సంచాలకులు వ్యక్తిగతంగా పర్యవేక్షణా బాధ్యత వహించాల్సి ఉందన్నారు.

జిల్లాలో వ్యవసాయ పరంగా అనువుగా ఉండడం వల్ల నూతన ఆవిష్కరణ కు అవకాశం ఉందని కలెక్టరు ప్రశాంతి పేర్కొన్నారు. మూస విధానంలో కాకుండా క్షేత్ర స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను ప్రతివభించేలా క్షేత్ర స్థాయిలో పనితీరు చూపాలన్నారు. పంటల మార్పు కోసం ఆర్ ఎస్ కె సిబ్బందికి లక్ష్యాలను ఇవ్వడం, రైతులను అనుసంధానం చెయ్యాలని పేర్కొనడం జరిగింది. గతంలో వేసిన పంట, నేడు ప్రతి మండలం లో ఒక ప్రకృతి వ్యవసాయ గ్రామం ప్రయోగాత్మకంగా శ్రీకారం చుట్టాలన్నారు. ఆమేరకు ప్రణాళిక ఇవ్వాలని కోరారు. ప్యాడి లో మెరుగైన ఉత్పత్తులు వేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. మార్కెటింగ్ కు అనువుగా డిమాండ్ ఉన్న పంటలు సాగు చేపట్టడం, పంటల మార్పు, కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని, అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం ముఖ్యం అన్నారు. రబీ సీజన్ రూ.350 కోట్ల క్రాప్ రుణాల లక్ష్యంలో ఇప్పటి వరకూ కేవలం రూ.8 కోట్ల 23 లక్షలు మాత్రమే సాధించడం పై అసహనం వ్యక్తం చేశారు.రబీ సీజన్ పంటల ఈ పంట నమోదు , ఈ క్రాప్ , ఈ కెవైసీ లు సంబంధించి ఫిబ్రవరి 15 వరకూ సమయం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు తెలియ చేశారు. జిల్లాలో 79,921 హెక్టార్ల వ్యవసాయ విస్తీర్ణం ఉండగా, రబీ లో 30,745 హెక్టార్ల లో సాగు విస్తీర్ణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్ ఎస్ కె వారీగా పంట నమోదు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు బీ కే మల్లిఖార్జున రావు, చంద్ర శేఖర్, ఇతర క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కడప పార్లమెంటు నియోజకవ ర్గ ప్రజలందరికీ నూతన సంవ త్సర శుభాకాంక్షలు

**ప్రభుత్వవిప్,శాసనసభ్యురాలు ఆర్ మాధవి రెడ్డి**

**టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కడప పార్లమెంట్ అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరెడ్డి**



ప్రజా భూమి, కడప సిటీ:

మంగళవారం నాడు స్థానిక టిడిపి ఆఫీస్ నుండి ఒక పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగినది.పట్టణంలో కడప పార్ల మెంటు నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశంపార్టీక ుటుంబసభ్యులకు రేపు1-1-2025 తేదీ న కొన్ని వ్యక్తిగత కారణాల వ ల్ల ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పోలి ట్ బ్యూరో సభ్యులు కడప లో అందుబాటులో ఉండటం లేదు. దయచేసి మన్నించాలని మన వి చేసుకుంటున్నాము అన్నా రు. నూతన సంవత్సర సంద ర్భంగా ప్రతి కార్యకర్త పోలీసు లు నియమ నిబంధనలు పా టించి సామాన్య ప్రజలకు ఎక్క డ కూడా అసౌకర్యం కలగకుండా నూతన సంవత్సర వేడుక లుజరుపు కోవాలని సూచించినారు. కడప జిల్లా ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ నూతన సంవ త్సర శుభాకాంక్షలు వారు తెలి యపరిచారు.

# కువైట్లో గుండెపోటుతో ఒంటిమిట్ట వాసి మృతి



ప్రజాభూమి ఒంటిమిట్ట:

బతుకుదెరువు కొరకు రెండు సంవత్సరాల క్రితం కువైట్ కి వెళ్లినకత్తి జయరామయ్య (52) వారం రోజుల క్రితం గుండెపోటు రావడంతో తోటి సహచరులు కువైట్ లోని ప్రముఖ వైద్యశాలలో చేర్పించారు చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు దీనిపై స్పందించిన కువైట్ లోని రెడ్డి అసోసియేషన్ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, పల్లె సుబ్బరామిరెడ్డి, ముమ్మడి ముని రెడ్డి, వీరు స్థానిక నాయకుడు మేకపాటినందకేశ్వర్ రెడ్డి సహకరించడంతో కువైట్ నుండి మృతుడు కత్తి జయరామయ్య మృతదేహాన్ని ఒంటిమిట్టకు తీసుకొని రావడం జరిగింది మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఓ కుమారుడు ఉండగా కుమారుడు వికలాంగుడు కుటుంబాన్ని పోషించే పెద్ద కోల్పోవడంతో భార్య కుటుంబ సభ్యులు దుఃఖ సముద్రంలో మునిగిపోయారు ప్రభుత్వం మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరుకుం టున్నారు.

# భవిత కేంద్రం నందు దివ్యాంగ చిన్నారులకి వీల్ చైర్స్ పంపిణీ

ప్రజాభూమి, వేంపల్లె



మంగళవారం స్థానిక పట్టణంలోని భవిత కేంద్రం నందు దివ్యాంగ చిన్నారులకి వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 జాఫర్ సాదిక్, షేక్ నజీమ్ అహ్మద్ కడప రూరల్ డెవలప్మెంట్ ఫర్ యూత్ వెల్ఫేర్ సమితి, ఎన్జీవో, డాక్టర్ భాషా హాజరయ్యారు. ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులకు అవసరమైన ఉపకరణములన్నీ కూడా ఎప్పటికప్పుడు దాతల సహకారంతో భవిత కేంద్ర సిబ్బంది సమకూరుస్తున్నారని అన్నారు. వీరిలో ఎటువంటి లోపం లేకుండా తల్లిదండ్రులు చూసుకుంటున్నారని అన్నారు. విద్యార్థులకు అలవెన్యెన్స్ అందజేశామన్నారు. ఎన్జీవో నర్సింగ్ అహ్మద్ మాట్లాడుతూ చిన్నారులకు ఎటువంటి సహాయ సహకారాన్ని అందివ్వడానికి ముందుంటానని అన్నారు. అనంతరం డాక్టర్ భాషా మాట్లాడుతూ పిల్లలలో చక్కని అభివృద్ధి ఉందని అన్నారు. అనంతరం భవిత సిబ్బందిని సన్మానించారు. సిజీవి సుజాత భర్త ఆకస్మికంగా మరణించటం వల్ల ఇద్దరు పిల్లలు ఉన్నందున కొంత మొత్తం 56,750 రూపాయలు సేకరించించి సుజాత కి అందజేయటం జరిగింది. ఎంపీపీఎస్ రాజీవ్ కాలనీ హెచ్ఎం ఉషారాణి భవిత చిన్నారులకు ఐడి కార్డ్స్ ను అందించారు. డాక్టర్, షాహిన్ దంపతులు చిన్నారులకు అడ్వాన్స్ న్యూ ఇయర్ కేక్ నీ అందించారు. చిన్నారులకు తల్లిదండ్రులకు అతిథి భోజనం నజీం అహ్మద్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఐఈఆర్టి యశోద, సుజాత, సిజీవి సుజాత, ఖాదర్, ఓబుల్ రెడ్డి, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య హైస్కూల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్లో మంగళవారం నాడు ఘనంగా ముందస్తు నూతన సంవత్సరం 2025 వేడుకలను ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన అద్భుతమైన నృత్య ప్రదర్శనలు, వారి సృజనాత్మక వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి హర్షించారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి ప్రత్యేకంగా విద్యార్థులను అభినందిస్తూ వారికీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడవ నెల పెన్షన్ల పంపిణీ చేపట్టాం

**కూటమి ప్రభుత్వం చేసిన మేలు చెప్పుకోవడానికి మాకు పెన్షన్ల పంపిణీ ఓ వేదికలా ఉంది**

**మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడవ నెల పెన్షన్ పంపిణీ చేపట్టడం జరిగిందని, కూటమి ప్రభుత్వం చేసిన మేలు చెప్పుకోవడానికి మాకు పెన్షన్ల పంపిణీ ఒక వేదికల ఉందని మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవా రం ముందస్తు పెన్షన్ను ఆయన బ్రాహ్మణ పల్లె గ్రామంలో సచివాలయ ఉద్యోగులతో కలిసి పంపి ణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డి మాత్రం అసెంబ్లీకి వెళ్లడం మానేసి విద్యుత్ చార్జీలుపెంచుతున్నామంటూ రాష్ట్రవ్యా ప్తంగా ఆందోళన చేయడం విడ్డురంగా ఉందన్నా రు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యుత్ వ్యవస్థలను విచ్చినం చేయడం వల్లే చార్జీలు పెంచాల్సి వచ్చిం దని ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిని పులివెందుల ప్రజలు ఎమ్మెల్యే గా గెలిపించి అసెంబ్లీకి పంపారన్నారు.ఇలా చార్జీలు పెంచారంటూ కార్యాలయాల ముందు ఆందోళన చేసే బదులు ఆయన చెప్పుకునేది ఏమైనా ఉంటే అసెంబ్లీకి వెళ్లి అక్కడ చెప్పొచ్చు కదా అన్నారు.జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లక పోవడం వల్ల మిగిలిన పదిమంది ఎమ్మెల్యేలు ఆందోళనకు గురవుతున్నారు అన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఆవేదన చెందుతున్నారు అన్నారు.కాబట్టి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలు కూడా చెప్పాలన్నారు.జగన్మోహన్ రెడ్డి అవస్తవాలు చెప్పడం ఇకనైనా మానుకోవాలి, రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డిని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పెంచిన పెన్షన్తో అవ్వ తాతలు ఆనందంగా ఉన్నా రన్నారు. ఒకరోజు ముందస్తు పెన్షన్తో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. వైకాపా పాలనలో ముందుగా ఒక్కరోజు కూడా పెన్షన్ పంపిణీ చేసిన పాపాన పోలేదన్నారు. పంచాల్సిన పెన్షన్లే సమయానికి పంచ లేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఒకరోజు ముందే పెన్షన్ కూడా పంచడం జరుగుతుందన్నారు. నువ్వు చెప్పే అబద్ధపు మాటలు రాష్ట్ర ప్రజలకు అర్థం అయిపో యిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 6న కలెక్టర్ కార్యాల యం వద్ద భవన నిర్మాణ కార్మి క సంక్షేమ మండలి నిరాహార దీక్ష

**ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె సీ బాదుల్లా**

ప్రజాభూమి, కడప సిటీ:



భవన నిర్మాణ కార్మికుల సంక్షే మ బోర్డు పునరుద్ధరించి పున ప్రారంభించాలని,సంక్షేమ పథ కాలు అందించాలని భవన ని ర్మాణ కార్మిక సంఘం ఏఐటి యూసీ ఆధ్వ ర్యంలో జనవరి 6న సోమవారం కడప కలెక్టర్ కార్యా లయం వద్దచేపెట్టబోయే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా,ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.లింగన్న విజ్ఞప్తి చేశారు. మంగళవారం కడప నగరంలోని రవీంద్ర నగ ర్లో భవన నిర్మాణ కార్మికుల అడ్డాయందు గోడపత్రాలను వి డుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మొదటి సంతకం భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ఫైల్ పైన పెడతామని ఎన్డిఏ కూట మి నాయకులు నమ్మబలికి, అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు గడిచిపోతున్న అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.భవననిర్మాణ కార్మికు లకు సామాజిక భద్రత చట్టపరంగా ఏర్పడిన సంక్షేమ బోర్డు పనితీరు పరమ అధ్వానంగా ఉందని,కార్మికుల కోసం అమలు చేయాల్సిన వివాహ బహుమ తి,మెటర్నిటీ బెనిఫిట్, ప్రాణాం తక యాక్సిడెంట్ రిలీఫ్, వైక ల్యం రిలీఫ్,నేచురల్ డెత్ రిలీ ఫ్,హాస్పిటలైజేషన్ రిలీఫ్, అం త్యక్రియల ఖర్చులు,పెన్షన్ స్కీ మ్ వంటి పథకాలు జగన్ ప్ర భుత్వ హయాంలో పూర్తిగా అటకెక్కాయని, న్యాయంగా రావాల్సిన ఒక్క క్లెయిమ్ కూడా పరిష్కా రానికి నోచుకోలేదని అయన ఆవేదన వ్యక్త పరిచారు. సిమెంటు,ఇసుక,ఇటుక,కంక ర,ఐరన్, గ్రావెల్, కలప, ఎలక్ట్రి కల్ సామాన్లు అన్ని రేట్లూ ఆ కాశాన్నంటాయని నిర్మాణ వ్యయం రెండింతలు పెరగడంతో సామాన్యులు, పెద్ద పెద్ద అపామెంట్లను ,వెంచర్లను చేపట్టిన బిల్డర్లు తలలుపట్టుకుంటున్నారని దీంతో చాలా ప్రాంతాల్లో నిర్మాణ పనులను నిలిపి వేసిన కారణంగా భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కరువు అవుతోందని, నిర్మాణ రంగంపైనే ఆధార పడిన 42 రకాల కార్మి కులకు పనులు లేకుండా పో యి కుటుంబపోషణకు వలస లు పోవాల్సిన పరిస్థితి నెలకొం దన్నారు.ఉచిత ఇసుకఎవరికో అర్థం కావడం లేదని, గతం కంటే ధరలు బాగా పెరిగాయని, కొనుగోలుదారులు గగ్గోలు పె డుతున్న పరిస్థితులు గత వైసిపి పాలనలో మాదిరిగానే ప్రస్తు తంకూడాఇసుకధరపలుకుతోందని నిర్మాణదారులు చెబుతు న్న ప్రభుత్వం ఆలోచన చేయ లేని పరిస్థితిలో ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు మస్తాన్, బుజ్జి, రాముడు, మల్లేష్,కృష్ణ తదిత రులు పాల్గొన్నారు

# ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి**

**కులం, మతం,పార్టీలకు అతీతంగా ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం**

**శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించడ మే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని శాసన మండలి సభ్యులు భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన నివాసంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం జనవరి 5న నిర్వహించబోయే జాబ్ మేళా పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యో గులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబులు కృషి చేస్తున్నారన్నారు. అన్ని దేశాలలో పర్యటించి పరిశ్రమలు ఏర్పాటు చేయించి నిరుద్యో గ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రణాళిక రూపొందించార న్నారు.అందులో భాగంగా 26 కంపెనీలలో ఐదవ తరగతి చదివిన నిరుద్యోగ యువతీ యువకుల నుంచి పై చదువులు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నా రు. జనవరి 5న పట్టణంలోని అహోబిలాపురం పాఠశాలలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఫీడ్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు శిక్షణ ఈ ఉద్యోగం కల్పించడం జరుగుతుందన్నా రు. కుల మతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నామన్నారు. నియోజ కవర్గ వ్యాప్తంగా రెండు వేల పైచిలుకు ఉద్యోగాల ను భర్తీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ యువకులకు అన్ని వసతులతో పాటు భోజన ఏర్పాటు కూడా కల్పిస్తు న్నామని ఆయన తెలిపారు. ముందుగా ఆయన ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కడప జిల్లా సీడాప్ కోఆర్డినేటర్ ప్రసాద్, తెలుగుదేశం నాయకు లు మైసూర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, శివారెడ్డి, గంగి రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు



# నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరణ

ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్లను సంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ఆవిష్కరించారు. ఆయనతో పాటు అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, శ్రీరంగనాథ ఆలయ మాజీ చైర్మన్ వెంకటసుబ్బయ్యలతో పాటు బలిజ సంఘ పెద్దలు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ దేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్లను రూపొందించి అందులో సంఘీయులకు సంబంధించిన వివరాలను పొందుపరచడం, పంచాంగ రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి సంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ సోపాల వీరా, ప్రధాన కార్యదర్శి రాచనేని ఆంజనేయులు, కడియాల జనార్ధన్. శ్రీరామ్, బత్తిన నాగశేఖర్, వెంకటనారాయణ, సాగర్ బాబు, దరిమిశెట్టి బాబు, అల్లం చిన్నరంగనాయకులు, సాయి, శేషు, చలపతి, వెంకటేష్, రంగమ్మ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజంగా రూపుదిద్దుదాంఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



మొక్కలతో నూతన సంవత్సరాన్ని స్వాగతిద్దామ ని, ప్లాస్టిక్ రహిత సమాజంగా రూపుదిద్దాలని, పచ్చని మొక్కలతో పలకరించుకుందామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పిలుపునిచ్చా రు. మంగళవారం జె.వి.వి. ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా రూపొందిన పచ్చదనంతో పలకరింపు గ్రీట్ విత్ గ్రీన్ అనే పోస్టర్ లను ఆయన ఆవిష్క రించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జె.వి.వి. తలపెట్టిన పచ్చదనంతో పలకరింపు, గ్రీట్ విత్ గ్రీన్ అనే కార్యక్రమం సమాజహితమని,పర్యా వరణ పరిరక్షణ కోసం చేస్తున్న కృషిని అభినందిం చారు. ప్రతి ఒక్కరూ ఈ నూతన సంవత్సరం శుభ సందర్భంగా ఒక మొక్కను బహుమతిగా ఇవ్వాల ని తద్వారా జీవరాశులకు, మనుషులకు అవస రమైన ప్రాణ వాయువు లభించి మానవ సమాజా నికి మేలు చేసినవారు అవుతారని పెర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జె.వి.వి. జన విజ్ఞాన వేదిక నాయకులు.. యస్.యం.డి. యూనస్ , మహ్మద్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



జనవరి 5వ తేదీన విజయవాడలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగే హైందవ శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందుత్వ సంస్థల ప్రతినిధులు ఫణి రావు శ్రీనివాస్ రెడ్డి, కశ్యప్ రెడ్డి, బాలరంగయ్య, సుమంత్ రెడ్డి, రాఘవరెడ్డి విలేకరుల సమావేశంలో కోరారు హిందూ దేవాలయాలను ప్రభుత్వ స్వాధీనం నుండి విముక్తం చేయడానికి ఈ హైందవ శంఖారావం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇది హిందూ సమాజానికి సంబంధించిన కార్యక్రమం అయినందువలన హిందూ సమాజానికి సంబంధించిన హిందూత్వ అభిమానులుఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. ఈ క్రింది ఫోన్ నెంబర్ల వారిని సంప్రదించగలరు 9440576622.8008764133. జనవరి 4వ తేదీ రాత్రికి 8 గంటలకు కడప నుండి ప్రొద్దుటూరు జమ్మలమడుగు గిద్దలూరు మీదుగా విజయవాడకు ప్రత్యేక ట్రైన్ వేయబడింది అదేవిధంగా పోరుమామిళ్ల కేంద్రంగా నాలుగు బస్సులు బయలుదేరుతాయని వారు అన్నారు.

# గాలివీడు ఎంపీడీవోని పరామర్శించిన మంత్రి మండిపల్లి, జిల్లా అధ్యక్షులు చమర్తి

ప్రజా భూమి, కడప సిటీ :



వైసిపి అల్లరిమూకల దాడిలో గాయపడి కడప రిమ్స్ హాస్పి టల్ నందు ఐసీయూలో చికి త్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మో హన్ రాజు, కడప జిల్లా జడ్పీ సీఈవో ఓబులమ్మ కలిసి ఆ యన్ను పరామర్శించటం జరిగి నది. ఈ సందర్భంగా వారు ఎంపీడీవోకు ధైర్యం చెప్పి ఆ యన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యము చె ప్పినారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి నాయకు లకు వ్యవస్థలు, అధికారులు అంటే లెక్క లేదని, ఒక దళిత ఎంపీడీవో విధుల్లో ఉండగా ని బంధనలకు విరుద్ధంగా సహక రించలేదనే ఉద్దేశంతో భౌతిక దాడి చేయడం చూస్తుంటే వై సీపీ నాయకులు ప్రవర్తన ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చ ని,ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఇ లా ప్రవర్తిస్తున్నారు అంటే అధి కారంలో ఉన్నప్పుడు ఎంతమంది అధికారులు ఎన్ని బాధలు పడి ఉంటారో అర్థం చేసుకోవా లని, అధికారులపై దాడి చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారు తెలియజే శారు.

# రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సం శుభాకాంక్షలు తెలిపిన దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



జనసేనపార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమకు మార్గద ర్శకమని పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ తెలిపారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని చెప్పారు. తమ నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి పదవి చేపట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని చెప్పారు. 2025 తమ పార్టీ నేత పవన్ కళ్యాణ్ తో పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు, ఎన్డీయే కూటమి నాయకులకు, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, వీర మహిళలకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 2024 కు వీడ్కోలు పలుకుతూ 2025 కు స్వాగతం పలకాలని కోరారు

## వృత్తిలో నైపుణ్యత పెంపొందించుకోవాలి

### -అశ్వర్థ నారాయణరెడ్డి సంస్మరణ సభలో ఏడిజె కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురంటౌన్



వృత్తిలో నైపుణ్యతను పెంపొందించుకొని రాణించాలని స్థానిక అదనపు జిల్లా జడ్జి కం పల్లె శైలజ సూచించారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ న్యాయవాది అశ్వర్థ నారాయణరెడ్డి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డీజే తో పాటు సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జిలు రాజ్యలక్ష్మి, లలితా లక్ష్మి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సుకుమార్, ఏపీపీ ఇందాద్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి తదితరులు అశ్వర్థ నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏ డీజే మాట్లాడుతూ, 30 ఏళ్ల న్యాయవాద వృత్తిలో అశ్వర్థ నారాయణరెడ్డి ఎంతోమంది జూనియర్ న్యాయవాదులకు వృత్తిపరంగా చేదోడు వాదోడుగా నిలబడటం అభినందనీయమన్నారు. మంచి లక్షణాలను అలవర్చుకుని వృత్తిలో రాణించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అశ్వర్థ నారాయణరెడ్డి సూచించిన మంచి మార్గంలో జూనియర్ న్యాయవాదులు ముందుకెళ్లి ఆదర్శవంతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుదర్శన్, శివశంకర్, నాగరాజు రెడ్డి, వన్నెరప్ప, రామచంద్రప్ప, సిద్ధా, కృష్ణమూర్తి,రకీబ్, త్రివేణి రెడ్డి, కళావతి, నవేరా పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు రూ. 5 వేలు విరాళం

ప్రజాభూమి, హిందూపురం



స్థానిక మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు కొల్లకుంట ఇందిరమ్మ కాలనీలో అయ్యప్ప స్వామి మాలదారులు మండల పూజలో భాగంగా గ్రామోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం కొందరితో విరాళాలను సేకరించారు. ఇందులో భాగంగా వైకాపా సీనియర్ నాయకుడు వాల్మీకి సాంబశివ రూ 5 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ, 42 రోజులపాటు ఎంతో భక్తి భావాలతో అయ్యప్ప మాలదారులు ఉండటం జరుగుతుందని, తమ కాలనీలో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపును పెద్ద ఎత్తున జరపాలని తనవంతుగా ఈ సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన సాంబశివకు అయ్యప్ప మాలదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్దాం....

### -ముందస్తు నూతన సంవత్సర వేడుకల్లో న్యాయమూర్తులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్



కొత్త ఆలోచనలతో ప్రతి ఒక్కరూ ముందు వెళదామని న్యాయ మూర్తులు కంపల్లె శైలజ, శ్రీధర్, రాజ్యలక్ష్మి, లలితా లక్ష్మి, సుకుమార్ లు పేర్కొన్నారు. మంగళ వారం సాయంత్రం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా న్యాయమూర్తులు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనలతో కొత్త భావాలను అలవర్చుకోవాలన్నారు. పాత సంవత్సరంలో జరిగిన చెడును మరిచిపోయి నూతన సంవత్సరంలో ఆనందోత్సవాల నడుమ ప్రశాంత ఆరోగ్యకరమైన జీవనం సాగించాలని ఆకాక్షించారు. పని ఒత్తిడి ఉన్నప్పటికీ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొత్త సంవత్సరంలో పయనిద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ అధ్యక్ష కార్య దర్శులు రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డిలతో పాటు న్యాయవాదులు, వివిధ కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశ్రమలో కార్మికుడికి తీవ్ర గాయాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మండలం తూముకుంట పారిశ్రామిక వాడలో ని రోల్వేల్ కన్వేయర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో మంగళవారం విధి నిర్వహణ లో ఉండగా సి. ఎన్. సి. ఆపరేటర్ బి. రామాంజనేయులు ( 48 ) కార్మికుడు యంత్రంలో తన కుడి చేయి చిక్కుకోవడంతో రెండు వేళ్ళు తెగిపోగా మరో వేలికి తీవ్ర గాయమైంది. వెంటనే తోటి కార్మికులు హిందూపురంలోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా వారు మెరుగైన చికిత్స కొరకు బెంగళూరులోని సిఎంఆర్ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంలో యాజమాన్యం సంపూర్ణంగా బాధ్యత వహిస్తూ కార్మికుడికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ తదితరులు డిమాండ్ చేశారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక మెయిన్ బజార్ లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం స్వామిని దర్శించుకుని సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ లు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు హరిప్రవీణ్ ఆధ్వర్యంలో ధర్మమాసం సందర్భంగా ప్రతిరోజు స్వామి వారికి వివిధ రూపాల అలంకరణలతో అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, తదితర పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో విశ్వనాథరెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ కుటుంబానికి నవీన్ నిశ్చల్ రూ.10 వేలు ఆర్థిక సహాయం

ప్రజాభూమి, హిందూపురం

అనంతపురం, హిందూపురం లలో దాదాపు 30 సంవత్సరాల పాటు వివిధ దినపత్రికల్లో పనిచేసి పత్రికా రంగంలో పేరుగాంచిన మల్లికార్జున ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం విదితమే. పాత్రికేయునిగా నిక్కచ్చిగా వ్యవహరించి సమాజ సేవ కోసం తన వంతు ఎంతో కృషి చేయడం జరిగింది. అయితే మల్లికార్జున కుటుంబం ఆర్థిక సమస్యలతో ఉన్న విషయాన్ని తెలుసుకున్న ఆగ్రో సంస్థ రాష్ట్ర మాజీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బి.నవీన్ నిశ్చల్ రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మల్లికార్జున కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు.

## మతాలు వేరైనా మానవులంతా ఒక్కటే

### -మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన అయ్యప్ప స్వాములు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మతాలు వేరైనా మనుషులందరూ ఒకటేనని, అందరూ మానవత్వంతో మెలగాలని వక్తలు పేర్కొన్నారు. హిందూపురం పట్టణం బెంగుళూరు రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాలయంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి డా. మకాన్‌దార్, ఇమ్రాన్ అలీ ఖాన్, టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షుడు అజ్మత్ ఖాన్ లను అయ్యప్ప స్వాముల సమక్షంలో మతసామరస్యానికి చిహ్నంగా ఘనంగా సన్మానించారు. అనంతరం ఎం.హెచ్.పీ.ఎస్. నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వారి వారి మతాలను ఆచరించి, ఇతరుల మతాలను గౌరవిం చాలని కోరారు. అలానే మతం ఏదైనా మానవత్వంతో, అందరూ సోదర భావంతో మెలగాలన్నదే తమ అభిమతమని తెలిపారు. వేష,భాషలు వేరైనా మనమంతా భారతీయులం అన్న విషయం మరువకూడదని తెలిపారు. ఎం.హెచ్.పీ.ఎస్. రాష్ట్ర కార్యదర్శి డా. మకాన్‌దార్ ఇమ్రాన్ అలీ ఖాన్ మాట్లాడుతూ, తమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుండి విజయవాడలో



అయ్యప్ప మాలధారులకు సద్ది ఏర్పాటు చేయడం ఒక ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి మత ఆచారాలను, కట్టుబాట్లను, విశ్వాసాలను పాటిస్తూ, ఇతరుల ఆచారాలు, కట్టుబాట్లు, విశ్వాసాలను గౌరవించాలన్నది తమ సంస్థ ద్వారా ఆచరణాత్మకంగా ప్రజలకు తెలియపరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

### -మండల విద్యాశాఖ అధికారి గంగప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులు పోటీ ప్రపంచంలో శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ముందుకెళ్లాలని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప సూచించారు. విద్యార్థులు తయారు చేసే ప్రయోగ నమూనాలు సమాజశ్రేయస్సు కాంక్షించే విధంగా ఉండాలన్నారు. మంగళవారం హిందూపురం మండలంలోని ఎంజీఎం హైస్కూల్ లో మండల స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు యంఈవోగంగప్ప, హెచ్ఎం రమణ ఆధ్వర్యంలో ప్రారం భించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు తయారు చేసిన ప్రయోగ నమూనాలను ప్రదర్శించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ, ప్రయో గాలు సమాజ శ్రేయస్సును



,ప్రజల హితాన్ని కోరే విధంగా ఉండాలని తెలియ జేశారు.వివిధ నమూనాలను పరిశీలించి అవి పనిచేసే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయిలో మూడు విభాగాల క్రింద ప్రథమ బహుమతి హనుమంతు జడ్పీహెచ్ఎస్ ముద్దిరెడ్డిపల్లి, రెండవవిభాగంలో మహేష్ బాబు జెడ్పి హెచ్ఎస్ పూలకుంట, మూడవ విభాగంలో మంజునాథ్ ఎంజీఎం స్కూల్ విద్యార్థులు ఎంపిక అయ్యారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఎంఈఓ అభినందించారు. కార్యక్రమంలో ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యాటకులకు ఆలయంలో అన్ని సౌకర్యాలు కల్పించాం

### ఆలయంలో వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశాం. వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్.

ప్రజాభూమి, లేపాక్షి:

ప్రపంచ పర్యాటక చిత్రపటంలో పేరుగాంచిన లేపాక్షి వీరభద్రాలయానికి సుదూర ప్రాంతాల నుండి విచ్చేస్తున్న పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం జరుగుతోందని వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అధిక సంఖ్యలో వీరభద్రాలయానికి వచ్చే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలను చేపట్టడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆలయానికి విచ్చేస్తున్న పర్యాటకులకు సేవలను అందించేందుకు దాదాపు 100 మందికి పైబడి వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆలయానికి తూర్పు ద్వారంలో పర్యాటకులను అనుమతించడంతోపాటు



అవసరమైన వారికి వీల్ చైర్ లను కూడా ఏర్పాటు చేశామన్నారు. గర్భాలయంలో పూజల సమయం లో తొక్కిసలాట జరగకుండా తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పూజల సమయంలో పర్యాటకులను క్యూ పద్ధతిలో పూజలకు పంపడం జరుగుతుందన్నారు. వీరభద్రాలయ ప్రాంగణంలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. వివిధ రకాల వ్యాధులకు చికిత్సలను చేయడంతో పాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. ఆలయ సమీపంలో వాహన రాక పోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బంది పర్యవేక్షించే విధంగా ఉన్నతాధికారులతో చర్చించడం జరిగిందన్నారు. ఆలయ సమాచారం కోసం పర్యాటకులు ఇబ్బంది పడకుండా దేవాదాయ శాఖ అధికారులతో ఆలయ సమీపంలో సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పర్యాటకులకు తాగునీటికి ఇబ్బంది కలగకుండా ఆలయంలో పలుచోట్ల తాగునీటి వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా పర్యాటకులు ఎంతమంది వచ్చినా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. తాను ఆలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి ఏడాదికాలం కావస్తోందన్నారు. ఏడాది కాలంలో ఆలయంలో పలు మార్పులను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా భక్తులు ఆలయానికి సమర్పించే కానుకలను మరింత పెంచేందుకు స్కానర్లను ఏర్పాటు చేశామన్నారు. ఆలయంలో ఏ కార్యక్రమం జరిగినా పర్యాటకులను మరింత ఆకర్షించే విధంగా చేయాలన్నది తన సంకల్పమని వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చోళ సముద్రం కరణం రమానందన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధితో పాటు పర్యాటకులను మరింత పెంచే విధంగా అవసరమైన చర్యలను తీసుకునేందుకు తాను మరింత కృషి చేస్తానని తెలిపారు.

## కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో మెలగాలి బద్వేల్ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

2025 కొత్త సంవత్సరంలో బద్వేల్ నియోజకవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని బద్వే వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నలేరు విశ్వనాథరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2024 సంవత్సరం కన్నా కొత్త సంవత్సరంలో రైతులు ప్రజలు



వ్యాపారవేత్తలు అన్ని వర్గాల వారు బాగుండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా సకాలంలో వర్షాలు పడి రైతులు ప్రజలు బాగుండాలని దేవుని ప్రార్థించారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించడం జరిగిందన్నారు.

## బద్వేలు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

నూతన సంవత్సరం 2025 ప్రజలందరికీ ఆనందాల సంవత్సరం కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆకాంక్షించారు. ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 2025లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని అభిలషించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించిన



ప్పుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని, ఆ దిశగా అందరూ ముందుకు నడవాలని తెలిపారు. నూతన సంవత్సరం లో ప్రజలంతా శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త సంవత్సరం ప్రేరణనిస్తుందని తెలిపారు.

## ఉపాధ్యాయులు రామ్ జి నాయక్ సేవలు ప్రశంసనీయం

ప్రజాభూమి, లేపాక్షి:

నేటి ఆధునిక సమాజంలో ఉపాధ్యాయులు రాంజీ నాయక్ సేవలు ప్రశంసనీయమని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, ఎంఈఓ లు నాగరాజు, కుల్లాయప్పలు పేర్కొన్నారు. మండల కేంద్రమైన లేపాక్షిలో బసవన్న గుడి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రాంజీ నాయక్ మంగళవారం పదవీ విరమణ గావించారు. ఈ సందర్భంగా లేపాక్షి ఉర్దూ ఉన్నత పాఠశాల సమావేశ భవనంలో జరిగిన పదవీ విరమణ సమావేశంలో వారు మాట్లాడుతూ, రాంజీ నాయక్ ఉన్నత ఆశయాలతో చిన్న వయసులోనే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం జరిగిందన్నారు. తన కుటుంబం మొత్తం చదువరుల కుటుంబంగా మారిందన్నారు. రాంజీ నాయక్ భార్య ఈ ఓ ఆర్ డి గా ఉద్యోగిస్తుండగా, తన కుమార్తెలు ఇద్దరు డాక్టర్ వృత్తిలో స్థిరపడ్డారన్నారు. తన



బిడ్డలతో సమానంగా తన విద్యార్థులు ఉండాలన్నదే ధ్యేయంగా విద్యాబోధన చేయడం జరిగిందన్నారు. తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దినట్లు పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి, ఉపాధ్యాయులు నాగ సాయినాథ్, శ్రీనివాస్ రెడ్డి, విజయ శేఖర్, రాందాస్ నాయక్, సురేష్ బాబు, ఇస్మాయిల్ ఖాన్, హిదాహితుల్లా ఖాన్, వంశీకృష్ణ లతోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.ఎంపీపీ చల్లా గంగాదేవి

### -అందరికీ మంచి జరగాలని ఎంపీపీ చల్లా గంగాదేవి ఆకాంక్ష

ప్రజాభూమి ,వేముల



నూతన సంవత్సరం 2025 ప్రజలందరికీ ఆనందాల సంవత్సరం కావాలని వేముల మండలం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆకాంక్షించారు. వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మంగళవారం ఉదయం మాట్లాడుతూ ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 2025లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, రైతులు పాడి పరిశ్రమ లతో,సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నానని వారు పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త సంవత్సరం ప్రేరణనిస్తుందని తెలిపారు.వేముల మండలం లోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో పాడి పరిశ్రమ లతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

## నేడు శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి కల్యాణోత్సవం

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లెలోని పవిత్ర పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం ఎద్దుల కొండపై వేంపల్లెకు చెందిన మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్య సహకారంతో 2025 జనవరి 1వ తేదిన ఉదయం 10గంటలకు శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి భక్త బృందం తెలిపింది. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు 4000 మంది భక్తులకు వేంపల్లె గ్రామ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, రాచినేని వేణుగోపాల్ సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశామని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh and Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677